www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 144 గురువారం, అక్టోబర్ 08, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad






## తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

- చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ
- 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి మిగతా2లో...

## పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- సమన్వయంతో సమర్థవంతంగా చేపట్టాలి
- ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం



**హైదరాబాద్,అక్టోబర్ 7 :** రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగిన మిగతా2లో...

## రెపో రేటు 5.50 శాతానికి పెంపు

● 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ ● ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక ● ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం ● ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!! ● 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు ● ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి ● ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు ● ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్




**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** వడ్డీ రేట్ల పెరుగుదలతో రుణాలు తీసుకున్న వారిపై అదనపు ఆర్థిక భారం పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో కుటుంబ బడ్జెట్లు ఒత్తిడికి గురవుతున్న సమయంలో మిగతా2లో...



## పోరాటం ఆపేది లేదు

- బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..
- మోదీ, అమిత్ షా నిరంకుశత్వం
- ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి
- ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి
- ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం

**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న మిగతా2లో...

## నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

● కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
● దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
● విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
● 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే మిగతా2లో...

## తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్



2లో

## టెన్షన్.. టెన్షన్

### ఢిల్లీలో ఉద్రిక్తంగా మారిన ఇండియా బ్లాక్ మార్చ్

### ఎంపీలు, మహిళా కార్యకర్తల అరెస్టు.. పలువురికి గాయాలు



**న్యూఢిల్లీ: అక్టోబర్ 7 :** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను రద్దు చేయాలని, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా బ్లాక్ ఎంపీలు చేపట్టిన మార్చ్ బుధవారం ఉద్రిక్తంగా మారింది. ఢిల్లీలోని జనపథ్ నుంచి జంతర్‌మంతర్ వైపు వెళ్తున్న ఎంపీలు, కార్యకర్తలను అశోక్ రోడ్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఎంపీలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. ప్రియాంక గాంధీ నేతృత్వంలో పలువురు మహిళా ఎంపీలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. నిరసనకారులను పోలీసులు అదుపులోకి మిగతా2లో...



## ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

- కారణాలు వివరించి నిబంధనల ప్రకారం పిటిషన్ వేయాలని ఏసీబీకి ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏసీబీ అధికారులకు నాంపల్లి ప్రత్యేక కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మిగతా2లో...

## యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

- ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్,అక్టోబర్ 7 :** తెలంగాణకు ఉన్న అతిపెద్ద బలం యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచ స్థాయి పోటీతత్వమేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రతిభ కారణంగానే హైదరాబాద్ సాంకేతిక, ఆవిష్కరణ, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే ప్రముఖ గమ్యస్థానంగా మిగతా2లో...

# పోరాటం ఆపేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

(మొదటి పేజీ తరువాయి)

అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

# పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలిపేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదికగా పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక, అనుదీప్, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, ఎండీ, అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

(మొదటి పేజీ తరువాయి)

ఎదుగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో బుధవారం నాడు జరిగిన డిఇ షా షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో డీఈ షా మూడు దశాబ్దాల ప్రస్థానం నగరంపై, తెలంగాణలోని ప్రతిభావంతులైన మానవ వనరులపై ఆ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఇ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్‌మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్జ్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటితో పాటు సంస్థలోని మొత్తం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ సామర్థ్యాన్ని తొలినాళ్లలోనే గుర్తించిన ప్రపంచస్థాయి ఆర్థిక, సాంకేతిక సంస్థల్లో డిఇ షా ఒకటని శ్రీధర్‌బాబు అన్నారు. 1996లో హైదరాబాద్‌లో తొలి భారత కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. "సుమారు 20 మందితో ప్రారంభమైన డిఇ షా ఇండియా ప్రస్థానం ఇవ్వాళ హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లోని సంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయి" అని మంత్రి తెలిపారు. మూడు దశాబ్దాలుగా డీఈ షా సాధించిన వృద్ధి హైదరాబాద్ ఎదుగుదలతో ముడిపడి ఉందన్నారు. నగరం ఇప్పుడు ప్రపంచస్థాయి సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు కేంద్రంగా మారిందని చెప్పారు. "హైదరాబాద్ గత మూడు దశాబ్దాల్లో ఎంతో మారింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. యువతలోని నైపుణ్యం, ప్రతిభే మన ప్రధాన బలం" అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సంస్థలు కేవలం తమ కార్యకలాపాలను నిర్వహించే ప్రదేశంగా కాకుండా.. కొత్త ఆవిష్కరణలు, అత్యున్నత విలువ కలిగిన కార్యకలాపాలు, భవిష్యత్ సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. "ప్రపంచ సంస్థలు ఇక్కడ విస్తరించాలి. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను సృష్టించాలి. ఇందుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది" అని చెప్పారు. డిఇ షా నియోపొలిస్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయాన్ని మంత్రి స్వాగతించారు. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నమ్మకానికి ఇది మరో నిదర్శనమన్నారు. "నియోపొలిస్‌లో డిఇ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం కేవలం మరో కార్యాలయం కాదు. హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై ఆ సంస్థకు ఉన్న విశ్వాసానికి ఇది బలమైన సంకేతం" అని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో డీఈ షా కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. "ఈ విస్తరణను తెలంగాణ స్వాగతిస్తోంది. రానున్న రోజుల్లో డీఈ షా రాష్ట్రంలో మరింతగా విస్తరిస్తుందని ఆశిస్తున్నాం" అని మంత్రి చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. "డిఇ షా నాయకత్వానికి నేను హామీ ఇస్తున్నాను. మీ వృద్ధి, విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యం, ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇస్తాం" అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# ఢిల్లీలో భవనం కూలి విషాదం

### - ముగ్గురు మృతి.. 8 మందికి గాయాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7 :** దేశ రాజధాని ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం భారీ భవనం కూలిన ఘటన విషాదం నింపింది. బహుళ అంతస్తుల భవనం కుప్పకూలడంతో ముగ్గురు మృతి చెందగా, మరో ఎనిమిది మంది గాయపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి ఉన్నట్లు అధికారులు తెలిపారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.సీమాపురిలోని మత్స్య మార్కెట్ సమీపంలో మధ్యాహ్నం సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, పౌర రక్షణ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాలను తొలగిస్తూ మరికొందరు లోపల చిక్కుకున్నారా అనే కోణంలో గాలింపు కొనసాగించారు.ప్రమాదం కారణంగా సీమాపురి గోల్‌చక్కర్, డీఎల్‌ఎఫ్ భోపురా, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సహాయక, అంబులెన్స్ వాహనాలు వేగంగా ఘటనాస్థలికి చేరుకునేందుకు మార్గాలను ఖాళీగా ఉంచాలని పోలీసులు ప్రజలకు సూచించారు. భవనం కూలడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఘటనలో గాయపడిన వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు సమాచారం. శిథిలాల తొలగింపు, గాలింపు చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో మృతులు, క్షతగాత్రుల సంఖ్యపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఏసీబీకి కోర్టులో చుక్కెదురు.. కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు మెమో వాపస్

(మొదటి పేజీ తరువాయి)

ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేయాలని కోరుతూ ఏసీబీ అధికారులు దాఖలు చేసిన మెమోను కోర్టు బుధవారం వెనక్కి పంపింది. పాస్‌పోర్టులను ఎందుకు జప్తు చేయాల్సి ఉందో స్పష్టమైన కారణాలు వివరించాలని, సంబంధిత నిబంధనల ప్రకారం పిటిషన్ దాఖలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.ఫార్ములా-ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఇతర నిందితుల పాస్‌పోర్టులను జప్తు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును కోరింది. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్‌తోపాటు ఇతర నిందితులు ప్రతి వాయిదాకు కోర్టుకు హాజరవుతున్నారని, దర్యాప్తుకు కూడా సహకరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న కోర్టు ఏసీబీ దాఖలు చేసిన మెమోను తిరిగి పంపింది.కాగా, పాస్‌పోర్టు జప్తునకు కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు ప్రచారం చేయడం సరికాదని కేటీఆర్ తరఫు న్యాయవాది గతంలో స్పష్టం చేశారు. ఏసీబీ కేవలం పాస్‌పోర్టు సమర్పణకు సంబంధించి కోర్టులో మెమో దాఖలు చేసిందని, పాస్‌పోర్టు జప్తు కాలేదని తెలిపారు.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

(మొదటి పేజీ తరువాయి)

రుణాలపై వడ్డీ భారం మరింత పెరిగితే మధ్యతరగతి, తక్కువ ఆదాయ వర్గాలపై ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్నవారికి నెలవారీ ఈఎంఐలు పెరిగే ప్రమాదం ఉంది.ద్రవ్యోల్బణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై నిర్ణయం తీసుకోనుంది. ద్రవ్యోల్బ ణాన్ని అదుపులో ఉంచేందుకు వడ్డీ రేట్లను పెంచితే బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే ఖర్చు పెరుగుతుంది. ఇప్పటికే రుణాలు కొనసాగుతున్న వారికి కూడా వడ్డీ రేట్ల మార్పుల ప్రభావం పడే అవకాశం ఉంది. దీంతో కుటుంబ ఆదాయంలో ఎక్కువ భాగం రుణ చెల్లింపులకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.గృహ రుణాలు తీసుకున్న వారిపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వడ్డీ రేట్లు పెరిగితే బ్యాంకులు ఈఎంఐలను పెంచడం లేదా రుణ కాలపరిమితిని పొడిగించడం వంటి చర్యలు చేపట్టవచ్చు. ఈఎంఐ పెరిగితే నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. కాలపరిమితి పెరిగితే మొత్తం రుణంపై చెల్లించాల్సిన వడ్డీ మరింత పెరిగే అవకాశం ఉంటుంది.వ్యాపార రంగం పైనా అధిక వడ్డీ రేట్ల ప్రభావం పడుతుంది. పరిశ్రమలు, చిన్న వ్యాపార సంస్థలు పెట్టుబడులు, విస్తరణ కోసం బ్యాంకు రుణాలపై ఆధారపడుతుంటాయి. రుణ వ్యయం పెరిగితే కొత్త పెట్టుబడులపై నిర్ణయాలను వాయిదా వేసే పరిస్థితి ఏర్పడవచ్చు. చిన్న, మధ్య తరహా సంస్థలకు ఇది మరింత భారంగా మారే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.మరోవైపు ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తే వడ్డీ రేట్లపై ఒత్తిడి తగ్గే అవకాశం ఉంటుంది. ఆహార ధరలు, ముడిచమురు ధరలు, వర్షపాతం, దేశీయ ఆర్థిక పరిస్థితులతో పాటు అంతర్జాతీయ పరిణామాలను రిజర్వ్ బ్యాంక్ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకోనుంది. వడ్డీ రేట్ల విషయంలో ఆర్‌బీఐ తీసుకునే నిర్ణయం రుణగ్రహీతలు, బ్యాంకులు, వ్యాపార రంగంపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఇప్పటికే రుణాలు ఉన్నవారు తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఖర్చులను నియంత్రించుకోవడంతో పాటు రుణ చెల్లింపులపై ముందస్తు ప్రణాళిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. వడ్డీ రేట్ల మార్పులు కొనసాగుతున్న నేపథ్యంలో కొత్తగా రుణాలు తీసుకునే వారు కూడా ఈఎంఐ, వడ్డీ భారం, రుణ కాలపరిమితిని సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

(మొదటి పేజీ తరువాయి)

నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు.బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉన్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు.

# టెన్షన్.. టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

తీసుకునే క్రమంలో తోపులాట చోటుచేసుకుంది. పలువురు ఎంపీలు, కార్యకర్తలను అరెస్టు చేసి వేర్వేరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ ఘటనల్లో పలువురికి గాయాలు కాగా, కొందరి దుస్తులు చిరిగిపోయాయి. అరెస్టయిన ఎంపీలు పోలీస్‌స్టేషన్లలోనూ తమ నిరసన కొనసాగించారు.బారాఖంబా పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి సతీశన్‌లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కాంగ్రెస్ నేతలు భారీగా చేరుకుని ఆందోళన చేపట్టారు. సుమారు రెండు గంటల అనంతరం రాహుల్‌గాంధీతో పాటు ఇండియా బ్లాక్ ఎంపీలను పోలీసులు విడుదల చేశారు.నిరసనల నేపథ్యంలో ఢిల్లీలోని కీలక ప్రాంతాల్లో భారీగా భద్రతా బలగాలను మోహరించారు. జంతర్‌మంతర్ పరిసరాల్లో ఆంక్షలు విధించడంతో పాటు పలు ప్రధాన మార్గాలను మూసివేశారు. దీంతో నగరంలో ట్రాఫిక్ తీవ్రంగా ప్రభావితమైంది. ఢిల్లీ పోలీసులతో పాటు సీఆర్‌పీఎఫ్, ఆర్‌ఎఎఫ్, బీఎస్‌ఎఫ్, సీఐఎస్‌ఎఫ్, ఐటీబీపీ బలగాలను మోహరించారు.సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను ప్రతిపక్ష నేతలు పునరుద్ఘాటించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళన కొనసాగుతుందని కాంగ్రెస్, ఇతర ఇండియా బ్లాక్ నేతలు స్పష్టం చేశారు.

# తెలంగాణలో కరువు మండలాలు ప్రకటించాలి

### - రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి: రైతు సంఘాల డిమాండ్

**హైదరాబాద్,అక్టోబర్ 7 :** రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణలోని 325 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో కరువు పరిస్థితులపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు.వ్యవసాయ విశ్లేషకులు దొంతి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పంట విరామం ప్రకటించాల్సిన స్థాయిలో కరువు పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. తక్కువ వర్షపాతం కారణంగా వరి సాగు తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి లభ్యతపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో వర్షాభావ పరిస్థితులపై సమగ్ర సర్వే చేపట్టాలని కోరారు.రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రుతుపవనాల కాలం ముగిసినా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయని తెలిపారు. బోరుబావులు, రిజర్వాయర్లలో నీటిమట్టాలు తగ్గిపోతున్నాయని, రబీలో పరిస్థితులు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో తక్షణమే కరువు సర్వే నిర్వహించి మిగిలిన పంటలను కాపాడేందుకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.కరువు నష్టపరిహారంగా వరికి ఎకరాకు రూ.30 వేలు, పత్తి, మిర్చి పంటలకు రూ.50 వేలు, కూరగాయలు, ఇతర పంటలకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రైతు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.

# బైక్ స్టంట్లు.. ముగ్గురు యువకుల అరెస్ట్

**●రీల్స్ కోసం ప్రాణాలతో చెలగాటం..**

**అత్తాపూర్ పోలీసుల కఠిన చర్యలు**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** సోషల్ మీడియాలో రీల్స్, లైక్స్, వ్యూస్ కోసం పబ్లిక్ రోడ్లపై ప్రమాదకరమైన బైక్ స్టంట్లు చేస్తూ, మితిమీరిన వేగంతో వాహనాలు నడిపిన ముగ్గురు యువకులను అత్తాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నెం.1072/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 281, 125, 3(5)తో పాటు మోటారు వాహనాల చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. అక్టోబర్ 6 రాత్రి అత్తాపూర్ పిల్లర్ నంబర్ 257, ఫ్లిప్‌కార్ట్ గోడౌన్ సమీపంలో నంబర్ ప్లేట్లు లేని మూడు హోండా డియో ద్విచక్ర వాహనాలపై ముగ్గురు యువకులు ప్రమాదకరంగా స్టంట్లు చేస్తూ, అధిక వేగంతో వాహనాలు నడిపారు. ఇందుకు సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనతో సాధారణ వాహనదారుల్లో భయాందోళనలు నెలకొనడంతో పాటు రోడ్డు భద్రతకు ముప్పు ఏర్పడింది. పెట్రోల్ కార్ ఇన్‌చార్జ్ కే. అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారు:మహమ్మద్ మోహినుద్దీన్ అలియాస్ మోహిన్ (24), మహమ్మద్ రిజ్వాన్ (21), తౌహిద్ (19).తల్లిదండ్రులకు పోలీసుల సూచనలు. మైనర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ద్విచక్ర వాహనాలు ఇవ్వవద్దని పోలీసులు సూచించారు. రీల్స్, లైక్స్, వ్యూస్ కోసం ప్రమాదకర స్టంట్లు చేయకుండా పిల్లల కార్యకలాపాలపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని కోరారు. లైసెన్స్ లేని వారికి వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమైతే తల్లిదండ్రులపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పబ్లిక్ రోడ్లు, ఫ్లైఓవర్లు, పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే పరిసరాల్లో రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం, స్పీడ్ రేసింగ్, ప్రమాదకర స్టంట్లకు పాల్పడటాన్ని సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. సీసీటీవీ, సోషల్ మీడియా నిఘా ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గంజాయి సేవిస్తున్న 8 మంది అరెస్ట్

**- జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదు**




**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జీడిమెట్ల పోలీసులు గంజాయి సేవిస్తున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.అరెస్టైన 8 మందిపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్డీపీఎస్) చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. గంజాయి స్వాధీనం, రవాణా, సరఫరా, విక్రయం, సేవనానికి పాల్పడుతున్న వారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జీడిమెట్ల పోలీసులు హెచ్చరించారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠా గుట్టురట్టు

**●బెట్టింగ్ నిర్వాహకుడు అరెస్ట్..**

**మరో 14 మంది కోసం పోలీసుల గాలింపు**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్, పేకాట, పోకర్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కృష్ణ భాటిని గోషామహల్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచి న్యాయపరమైన రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. కృష్ణ భాటి నగదు, ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా బెట్టింగ్ సొమ్మును సేకరిస్తూ, గోవా క్యాసినో పర్యటనలను ఏర్పాటు చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఇందుకోసం 'పీపీ పోకర్' అనే దరఖాస్తుతో పాటు 'బజరంగి247' అనే ఆన్‌లైన్ వేదికను ఉపయోగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడి వద్ద నుంచి ఒక ఐఫోన్ 14 ప్రో మ్యాక్స్ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంపై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో నేరం నంబర్ 381/2026గా తెలంగాణ గేమింగ్ చట్టంలోని సెక్షన్ 3(1) కింద కేసు నమోదు చేశారు. బెట్టింగ్ ముఠాతో సంబంధం ఉన్న ఏ2 నుంచి ఏ15 వరకు మరో 14 మంది ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారి కోసం గాలింపు కొనసాగుతోంది.



**గతంలోనూ కేసులు.**

కృష్ణ భాటిపై గోషామహల్ పోలీస్ స్టేషన్‌లో గతంలో మూడు కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో భారతీయ న్యాయ సంహిత, పేలుడు పదార్థాల చట్టం, పోలీసు చట్టానికి సంబంధించిన కేసులు ఉన్నట్లు తెలిపారు.

**యువత అప్రమత్తంగా ఉండాలి.**

ఆన్‌లైన్ బెట్టింగ్, జూదానికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్‌కు అలవాటు పడటం వల్ల ఆర్థిక నష్టాలతో పాటు చదువు, ఉద్యోగం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.బెట్టింగ్ లావాదేవీల కోసం తమ బ్యాంకు ఖాతాలు, యూపీఐ ఖాతాలను ఇతరులకు ఇవ్వవద్దని సూచించారు. బెట్టింగ్ దరఖాస్తులు, లింకులు, సూచన సంకేతాలను ఇతరులకు పంపడం లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సహకరించడం కూడా నేరమేనని పోలీసులు హెచ్చరించారు.అక్రమ బెట్టింగ్, జూద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఆర్పీ పట్నాయక్ ను కలిసిన రఘునాథాచార్యులు



**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పీపుల్స్ న్యూస్ )** తెలుగు సినీ పరిశ్రమలో లెజెండ్ సంగీత దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్న ఆర్పీ పట్నాయక్ ను వెంకటాపూర్ మండల కేంద్రంలోని రామాలయ పూజారి ముడుంబ రఘునాథాచార్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సంగీత ప్రియులను ఆలరించే మరిచిపోలేని ఎన్నో మధుర గీతాలను అందిస్తున్నందుకు అభినందిస్తూ ఆయనను సత్కరించారు. సమాజంలో అన్ని రంగాల వారిని ప్రభావితం చేసేలా మీ సంగీతం, పాటలు, చిత్రాలు ఉన్నాయని ప్రశంసించారు. సమయం చూసుకొని యునెస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయాన్ని సందర్శించాలని ఆయనకు అన్నారు. తన కోడలు శ్రీరాగాను ఆయనకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, పురుషోత్తం పాల్గొన్నారు.



# నిషేధిత చైనా మాంజా స్వాధీనం

**రూ.7.50 లక్షల విలువైన 480 బాబిన్లతో వ్యక్తి అరెస్ట్**

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** ప్రజలు, పక్షులు, జంతువుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారుతున్న నిషేధిత చైనా సింథటిక్ నైలాన్ గ్లాస్ కోటెడ్ మాంజాను భారీగా నిల్వ ఉంచిన వ్యక్తిని చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్, కాలాపత్తర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి సుమారు రూ. 7.50 లక్షల విలువైన 480 బాబిన్ల మాంజాను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భట్కో ట్రాన్స్‌పోర్ట్ వద్ద నిషేధిత మాంజా పార్సిల్ తీసుకునేందుకు వచ్చిన అభిషేక్ సింగ్ (26)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద 10 కార్టన్లలో 480 బాబిన్ల నిషేధిత మోనో గోల్డ్ చైనా మాంజాతో పాటు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అభిషేక్ సింగ్ మంగళ్‌హాట్ ప్రాంతంలో పతంగుల దుకాణం నిర్వహిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లోని పతంగుల దుకాణదారులు, వినియోగదారులకు అధిక ధరలకు విక్రయించి భారీగా లాభాలు ఆర్జించేందుకు నిషేధిత మాంజాను రాజస్థాన్‌లోని జైపూర్‌కు చెందిన మోహసిన్ అనే వ్యక్తి నుంచి ప్రైవేట్ రవాణా ద్వారా తెప్పించినట్లు పోలీసులు తెలిపారు.పర్యావరణ శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ పక్షులు, జంతువులతో పాటు మనుషుల ప్రాణాలకు ప్రమాదకరమైన మాంజాను విక్రయించేందుకు నిల్వ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.ఖచ్చితమైన సమాచారం మేరకు నిర్వహించిన దాడిలో నిందితుడిని పట్టుకుని మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిషేధిత మాంజా విక్రయాలు, నిల్వలు, రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ దాడిని చార్మినార్, గోల్కొండ జోన్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌ఛార్జ్ అదనపు డీసీపీ కె.ఎస్. రావు పర్యవేక్షణలో, చార్మినార్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదాబాబు ఆధ్వర్యంలోని సిబ్బంది, కాలాపత్తర్ పోలీసులతో కలిసి నిర్వహించారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ...



**బాలానగర్ అక్టోబర్ 08 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని హస్మాత్‌పేట్ అబ్రహార్ నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సాదిక్ బాయ్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబాన్ని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ పరామర్శించారు. అబ్రహార్ నగర్‌లోని సాదిక్ బాయ్ నివాసానికి వెళ్లిన ముద్దం నర్సింహ యాదవ్, కుటుంబ సభ్యులను కలిసి మృతుడి మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ విషాద సమయంలో వారు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ, కుటుంబంలో యువ సభ్యుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. మృతుడి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇర్ఫాన్, కార్యదర్శి హరినాథ్, సిహెచ్. పోచయ్య, బాబా, మెరాజ్, ఐలేష్ తదితరులు పాల్గొని మృతుడి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో రెండు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.

**ఈ నెల 17 వరకు దరఖాస్తుల స్వీకరణ.**

**ప్రిన్సిపాల్ డాక్టర్ జి. స్వర్ణ కుమారి.**

**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పీపుల్స్ న్యూస్)** ప్రభుత్వ వైద్య కళాశాల, దాని అనుబంధ ఆసుపత్రిలోని చిన్నపిల్లల వైద్య విభాగంలో రెండు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. స్వర్ణ కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 12న ఉదయం 11 గంటల నుంచి 17న మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు, ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అర్హతలు, దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://gmcmulugu.org ను సందర్శించాలని ఆ ప్రకటనలో ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.



పత్రికా ప్రచురణార్థం

తెలంగాణ ప్రభుత్వం

ప్రిన్సిపాల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, ములుగు , ములుగు జిల్లా, తెలంగాణ .

Rc.No. E1/133/GMC/MLG/2026/02-2026 తేది: 07-10-2026

కాంట్రాక్ట్ రిక్రూట్మెంట్ కొరకు నోటిఫికేషన్ విడుదల

అసిస్టెంట్ ప్రొఫెసర్-02 పోస్టులకు ఒప్పంద ప్రాతిపదికన 31.03.2027 వరకు లేదా అవసరం తగినంత వరకు, ఏది ముందు అయితే అది వరకు పూర్తిగా ఒప్పంద ప్రాతిపదికన నియామకం కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి.

ములుగు లోని ప్రభుత్వ మెడికల్ కాలేజ & దాని అనుబంధ ఆసుపత్రిలో పెడియాట్రిక్ డిపార్ట్మెంట్ నందు పనిచేయడానికి G.O.R.T.No: 1276, ఫైనాన్స్ HRM (VII) తేది: 16.07.2026 ప్రకారం. తేది 12.10.2026 ఉదయం 11 గంటల నుండి 17.10.2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయి మరియు వాక్ ఇన్ ఇంటర్వ్యూ తే : 30.10.2026 న నిర్వహించబడును.

మరిన్ని సమాచారం మరియు దరఖాస్తు కొరకు, అదికారిక వెబ్‌సైట్ https://gmcmulugu.org ను సందర్శించండి.

Dr G.Swarna Kumari
Principal
Government Medical College
Mulugu



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE PRINCIPAL GOVERNMENT MEDICAL COLLEGE, MULUGU
MULUGU DISTRICT, TELANGANA.
PRESS NOTE FOR CONTRACT RECRUITMENT

Rc. No. E1/133/GMC/MLG/2026-02/2026 Date: 07/10/2026

Applications are invited from the eligible candidates for appointment to the posts of (2) Assistant Professors on contract basis in the Department of Pediatrics on a purely temporary basis for period up to 31.03.2027 or till actual need ceases, whichever is earlier vide G.O.Rt. No.1276 Fin. (HRM.VII) Dept., Dt: 16/07/2026, Copy communicated by the Director of Medical Education, TG, Hyderabad vide Rc. No. 56/P4/2026, Dt: 03/08/2026.

Applications will be received from 12.10.2026 at 11:00 am to 17.10.2026 upto 2:00 pm & walk in interview on 30.10.2026 in Govt. Medical College, Mulugu, Mulugu District. For more information and application with guidelines are available in college website https://gmcmulugu.org

Copy submitted to the District Collector and Magistrate, Mulugu.
Copy to D.P.R.O.Mulugu

Dr G.Swarna Kumari
Principal
Government Medical College
Mulugu

గురువారం,
అక్టోబర్ 08, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రమాదకర విద్యుత్ స్తంభం తొలగింపు

-- హస్మత్‌పేట్‌లో స్థానికుల ఫిర్యాదుకు స్పందన.. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం .



**బాలానగర్ అక్టోబర్ 08 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ హస్మత్ పేట్ డివిజన్ విజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. స్థానిక ప్రజల నుంచి అందిన ఫిర్యాదుపై స్పందించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి, స్తంభాన్ని తొలగించేలా చర్యలు చేపట్టారు. చాలా కాలంగా ప్రమాదకర పరిస్థితిలో ఉన్న విద్యుత్ స్తంభం కారణంగా స్థానికులు ఆందోళనకు గురవుతున్న నేపథ్యంలో, ముద్దం నర్సింహ యాదవ్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు. అధికారుల సహకారంతో ప్రమాదకరంగా ఉన్న స్తంభాన్ని తొలగించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ముద్దం నర్సింహ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, స్థానికుల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అంజయ్య నగర్‌లో ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని తొలగించడంతో స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.4.50 కోట్ల ఆస్తి మోసం

**ఒకే ఆస్తిని పలువురికి విక్రయ ఒప్పందాలు.. మహిళ అరెస్ట్**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
ఒకే ఆస్తిని పలువురికి విక్రయ ఒప్పందాలు, తాకట్టు ఒప్పందాలు చేస్తూ సుమారు రూ.4.50 కోట్ల మేర మోసానికి పాల్పడిన కేసులో సీసీఎస్ డిటెక్టివ్ విభాగం పోలీసులు ఒక మహిళను అరెస్ట్ చేశారు. కేసులో ప్రధాన నిందితులైన రషాద్–ఉల్–ఖైర్, ముంతాజ్ బేగంలు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం.. నయీమ్ బాను ఫిర్యాదు మేరకు తొలుత ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మరికొందరు బాధితులు కూడా ఇదే నిందితుల చేతిలో మోసపోయినట్లు, భారీగా ఆర్థిక నష్టానికి గురైనట్లు వెలుగులోకి రావడంతో కేసును హైదరాబాద్ సీసీఎస్ డిటెక్టివ్ విభాగానికి బదిలీ చేశారు.మదన్నాపేట్‌లోని దారాబ్ జంగ్ కాలనీలో ఉన్న ఓ భవనాన్ని ప్రధాన నిందితులు తమ ఆధీనంలో ఉంచుకుని, ఆస్తికి సంబంధించిన గత లావాదేవీలను దాచిపెట్టి పలువురితో విక్రయ, తాకట్టు ఒప్పందాలు చేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. తామే ఆస్తికి చట్టబద్ధమైన యజమానులమని నమ్మించేందుకు బాధితులకు కొంతకాలం అద్దె కూడా చెల్లించినట్లు పోలీసులు తెలిపారు.బాధితులను తీసుకురావడం, ఆస్తుల గురించి ప్రచారం చేయడం కోసం ఆస్తి మధ్యవర్తులను నియమించుకుని ఆకర్షణీయమైన కమీషన్లు చెల్లించినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 54 మంది బాధితులను విచారించగా, 2021 మార్చి 8 నుంచి 2026 జూన్ 22 మధ్య సుమారు రూ.4.50 కోట్ల మేర మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

**మహిళ అరెస్ట్.**
కేసులో నాలుగో నిందితురాలిగా ఉన్న ఆస్మా బేగం భవనంలోని మూడో అంతస్తు, పెంట్‌హౌస్ భాగంలో నివసిస్తూ, బాధితులకు చూపించిన అద్దె ఒప్పందాల్లో కిరాయిదారుగా నటించి నిందితులకు సహకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అద్దె ఏర్పాటును తాకట్టు లావాదేవీల్లో ఉపయోగించి బాధితుల్లో నమ్మకం కలిగించి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఆస్మా బేగంను సెప్టెంబర్ 4న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఆమెపై ఇప్పటికే ఉన్న మోసం సెక్షన్‌కు అదనంగా నకిలీ పత్రాలు, మోసపూరిత పత్రాల వినియోగానికి సంబంధించిన భారతీయ న్యాయ సంహిత సెక్షన్లను చేర్చారు.ప్రధాన నిందితులు రషాద్–ఉల్–ఖైర్, ముంతాజ్ బేగంలు ప్రస్తుతం పరారీలో ఉన్నారని, వారిని అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించినట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు.

**ఆస్తి కొనుగోలుదారులకు పోలీసుల హెచ్చరిక.**
ఆస్తి కొనుగోలు, విక్రయాలు, తాకట్టు లావాదేవీల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. తక్కువ సమయంలో భారీ లాభాలు లేదా అధిక రాబడులు వస్తాయనే హామీలను నమ్మవద్దన్నారు.
ఆస్తి యాజమాన్య హక్కులు, హక్కు పత్రాలు, స్వాధీనం, ఆస్తిపై ఉన్న రుణాలు, వివాదాలు తదితర వివరాలను సంబంధిత అధికారుల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే లావాదేవీలు జరపాలని సూచించారు. న్యాయ నిపుణుల సలహా తీసుకున్న తర్వాతే కష్టపడి సంపాదించిన డబ్బును పెట్టుబడిగా పెట్టాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జాకారం సర్పంచ్ సస్పెన్షన్?




**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా జాకారం సర్పంచ్ దాసరి సమతపై సస్పెన్షన్ వేటు పడనున్నట్లు తెలిసింది. నిబంధనలకు విరుద్ధంగా జీపీ కార్మికుడు రామస్వామిని తన పొలంలో పని కోసం తీసుకువెళ్లగా ఆయన పాము కాటుకు గురయ్యాడు. సర్పంచ్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అందిన ఫిర్యాదులపై డీపీవో విచారణ జరిపించారు. నివేదికను కలెక్టర్ కు సమర్పించగా.. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచ్ని 6నెలల పాటు సస్పెన్షన్ విధించనున్నట్లు సమాచారం.

# గంజాయి సాగుపై పోలీసుల ఉక్కుపాదం




**కెరమెరి, అక్టోబరు 7 :** జిల్లాలో అక్రమ గంజాయి సాగుపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. జిల్లాను గంజాయి రహితంగా మార్చటమే లక్ష్యంగా పోలీసులు శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎస్పీ నితికాపంత్ ఆదేశాల మేరకు డీఎస్పీ బి.ఆశోక్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా లింగాపూర్, సిర్పూరు(యు), కెరమెరి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా సాగు చేస్తున్న 500 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.50లక్షల ఉంటుందని పోలీసులు ప్రకటించారు. గంజాయి సాగుకు పాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులపై ఆరు కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గతేడాది జిల్లాలో అక్రమ గంజాయి సాగుకు సంబం? దించిన 39 కేసులు నమోదు చేసి 35 మందిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 1,134 గంజాయి మొక్కలను స్వా?ధీనం చేసుకొని రూ.1.13 కోట్ల విలువైన మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ సాగులో పాల్గొన్న భూ యాజమానుల్లో 20 మందికి కలెక్టట్ ఆదేశాల మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని నిలిపివేశారు.ఈ ఏడాది జిల్లాలో ఇప్పటి వరకు 23 కేసులు నమోదు కావడం విశేషం. ఇందులో కూడా 27 మందిని అరెస్టు చేశారు. రూ.2.36 కోట్ల విలువైన 2,366 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. డ్రై గంజాయిపైనా నిఘా డ్రై గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారిం చారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళా శాలల్లో గంజాయితో ఏర్పడే అనర్థాలపై పోలీసులు శాఖ ప్రత్యేక సమావేశాలను విస్తృతంగా చేపట్టారు. యువకులు పెడ తోవ పట్టకుండా ఉండేం దుకు పోలీసులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలు ఫలితాన్ని ఇస్తున్నాయి. జిల్లాలో గిరిగ్రామాలపై కూడా పోలీసులు పక్కా నిఘా పెట్టారు. ఎక్కడ గంజాయి సాగు చేసిన కూడా ఎవరిని ఉపేక్షించేది లేదని ఖరాఖండిగా పోలీసులు పేర్కొంటున్నారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ నితిక పంత్‌ను వివరణ కోరగా జిల్లాలో గంజాయి రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎవరు కూడా గంజాయి సాగు చేయరాదని చెప్పారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి తెచ్చి అమ్మకాలు జరిపితే కూడా కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని చెప్పారు. మారుమూల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని వివరించారు. గంజాయి సాగు చేస్తే ఎంతటి వారిపైన తప్పకుండా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. గంజాయి రహిత సమాజం ప్రతీ ఒక్కరూ కావాలని కోరారు.

# ఆర్మ్ రెజ్లింగ్‌లో రాధికకు కాంస్య పతకం
# అభినందించిన డీజీపీ సీవీ ఆనంద్





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
జాతీయస్థాయి ఆర్మ్ రెజ్లింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిన తెలంగాణ పోలీస్ క్రీడాకారిణి జి. రాధికను డీజీపీ సీవీ ఆనంద్ అభినందించారు. బుధవారం డీజీపీ కార్యాలయంలో రాధికను అభినందించిన ఆయన.. క్రీడల్లో రాణిస్తూ తెలంగాణ పోలీస్‌కు జాతీయస్థాయిలో గుర్తింపు తీ ు క ు ం ా వ డ ం అభినందనీయమన్నా రు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిం చారు.హర్యానాలోని కర్నాల్‌లో సెప్టెంబర్ 23 నుంచి 27 వరకు జరిగిన 75వ అఖిల భారత పోలీస్ రెజ్లింగ్ క్లస్టర్--2026 పోటీల్లో రాధిక ఈ ఘనత సాధించారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా అడకల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రాధిక.. మహిళల 90 కిలోలకు పైబడిన ఆర్మ్ రెజ్లింగ్ విభాగంలో పోటీపడి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు.రాధికను ఐజీ (పిఅండ్‌ఎల్) గజరావు భూపాల్, స్పోర్ట్స్ డీఎస్పీ రామారావుతో పాటు ఉన్నతాధికారులు, క్రీడా విభాగం అధికారులు అభినందించారు. పోలీస్ సిబ్బంది క్రీడల్లో రాణించేందుకు శాఖ అందిస్తున్న ప్రోత్సాహానికి రాధిక విజయం నిదర్శనమని వారు పేర్కొన్నారు.

# బూర్గుపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత
# పాఠశాలను తనిఖీ చేసిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో




**వెంకటాపూర్ ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07(పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సందర్శించి పాఠశాలలోని విద్యా పరిస్థితులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించిన పీఓ విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయి, విద్యా ప్రగతిని తెలుసుకున్నారు. విద్యార్థుల నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, తరగతి బోధనకు సంబంధించిన అంశాలను పరిశీలించి, విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం పాఠశాలలోని డార్మిటరీని పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులు, విద్యా సంబంధిత పుస్తకాలు, ఇతర నిర్వహణ అంశాలను కూడా పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సమర్థవంతంగా అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదల, క్రమశిక్షణ, హాజరు, ఆరోగ్యం మరియు వసతి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.




# ఐఐఎఫ్ఎం భోపాల్ బృందం మేడారం పర్యటనకు
# ఏర్పాట్లు చేసిన ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో




**(మేడారం )ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, అటవీ ఆధారిత జీవనోపాధి తదితర అంశాలపై క్షేత్రస్థాయి అధ్యయనంలో భాగంగా , భోపాల్ కు చెందిన ప్రొఫెసర్ శరదిందు పాండే ఢ టీమ్ మేడారంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ ఆదివాసీ మ్యూజియాన్ని సందర్శించారు.ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో


APPLICATION FOR THE POST OF

Recent Photograph

7. Nationality :
8. Religion :
9. Educational Qualifications
a) Academic :
b) Technical :
c) Other ( if any ) :
10. Previous Experience ( if any ) :
11. Local / Non local :
12. Permanent Address :
13. Address for correspondence :

I solemnly declare that the above information submitted by me is true to the best of my knowledge. If any information submitted by me is found to be false action may be taken against me.

Station :
Date :
Signature of Applicant

సూచ నల మేరకు ఐ ఐ ఎఫ్ ఎం బృందం మేడారం పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయగా, మ్యూజియంలో గిరిజనుల సంప్రదాయ జీవన విధానం, సంస్కృతి, కళలు, ఆచా రాలు, అటవీ ఆధారిత జీవనోపాధికి సంబంధించిన ప్రదర్శ నలను బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా మ్యూజియంలో ప్రదర్శిస్తున్న గిరిజన సంప్రదాయ వస్తువులు, కళాకృతులు, ఆచారాలు, జీవన విధానానికి సంబంధించిన అంశాలను పరిశీలించి, తెలంగాణ గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి పరిరక్షణకు చేప డుతున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు.
బృందం పర్యటనలో భాగంగా గిరిజనుల అభివృద్ధి, అటవీ ఉత్పత్తుల సేకరణ, విలువ జోడింపు, ఎకోటూరిజం, గిరిజన సంస్కృతి పరిరక్షణ వంటి అంశాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తోంది. ఈద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన అనుభవాలను పరస్పరం పంచుకునే అవకాశం ఏర్పడింది.



# వెంకటాపూర్ సబ్‌స్టేషన్‌లో 5 ఎం వి ఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ విజయవంతంగా ఛార్జ్








**వెంకటాపూర్, ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (పీపుల్స్ న్యూస్)**
వెంకటాపూర్ సబ్‌స్టేషన్‌లో పెరుగుతున్న విద్యుత్ లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన 5 ఎం వి ఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ( పి టి ఆర్) ను 07.10.2026న విజయవంతంగా ఛార్జ్ చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్ ఈ బి. బిక్షపతి మాట్లాడుతూ, 5 ఎం వి ఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం ద్వారా సబ్‌స్టేషన్‌పై ఉన్న అధిక లోడ్ భారం తగ్గడంతో పాటు, వినియోగదారులకు ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అధిక లోడ్ సమస్యను దృష్టిలో ఉంచుకుని 5 ఎం వి ఎ పి టి ఆర్ ఏర్పాటు చేయడంతో వెంకటాపూర్ పరిధిలోని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డివిజన్ డి ఈ కె. రాజు, డి ఈ ఎమ్ ఆర్ టి ఌ వి. జగదీశ్ బాబు , ఎ డి ఈ ములుగు ఎన్. వేణు గోపాల్, టి ఆర్ ఈ ఌ ఎస్ పి ఎం, ఎస్ పి ఎం మధుసూదన్, వెంకటాపూర్ ఎఈ. పి. రమేష్, సబ్ ఇంజనీర్ బి సాంబరాజు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూలీల ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు



**దౌల్తాబాద్,అక్టోబర్ 7**
పెయింటింగ్ పనుల కోసం కూలీలను తీసుకెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడిన ఘటన దౌల్తాబాద్ మండలం లింగరాజ్‌పల్లి శివారులో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు గాయ పడ్డారు. సూరంపల్లి గ్రామంలో పెయింటింగ్ పనుల నిమిత్తం కూలీలతో ఆటో వెళ్తుండగా లింగ రాజ్‌పల్లి శివారులోకి రాగానే అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో తూప్రాన్ మండల కేం ద్రానికి చెందిన ఎల్లం కుడి భుజానికి తీవ్ర గాయమైంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జితేందర్ కుడికాలి మడమకు గాయమైందని తెలిసింది. సమాచారం అందుకున్న 108 అత్యవసర సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు 108 సిబ్బంది ఈఎంటీ భాను, పైలట్ నర్సింలు.

# కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి

**రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్**




**హైదరాబాద్, అక్టోబర్ 7 హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది.
వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని సంఘం పేర్కొంది. కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన పరిహారం అందించాలని కోరింది. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎకరాకు రూ.30 వేల పంట నష్టపరిహారం, ప్రతి కుటుంబానికి అదనంగా 50 రోజుల ఉపాధి హామీ పని కల్పించాలని సంఘం డిమాండ్ చేసింది. అలాగే తాగునీరు, పశువుల మేత వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరింది. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, కరువు నివారణ చర్యలను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు.

# 'జీరో ఫాటాలిటీ' లక్ష్యంగా డీజీపీ సీవీ ఆనంద్ కార్యాచరణ

**తెలంగాణలో అధిక ప్రమాదాలున్న 7 జిల్లాలపై ప్రత్యేక దృష్టి**






**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)**
రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు తెలంగాణ పోలీసుశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో అధిక ప్రమాదాలు నమోదవుతున్న ఏడు జిల్లాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై డీజీపీ సీవీ ఆనంద్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి బుధవారం డీజీపీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సేఫ్‌లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఏడు జిల్లాల కలెక్టర్లు, నాలుగు పోలీస్ కమిషనరేట్ల కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**48 ప్రమాద కారిడార్ల గుర్తింపు.**
మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో 48 కీలక ప్రమాద కారిడార్లను గుర్తించారు. అలాగే నాలుగు లేదా అంతకంటే ఎక్కువ మరణాలు నమోదైన 230 ప్రాధాన్య ప్రమాద ప్రాంతాలు, 220 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 183 కీలక పాదచారుల ప్రమాద ప్రాంతాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా 14 కీలక ప్రమాద కారిడార్లు ఉండగా, రంగారెడ్డి జిల్లాలో 98 ప్రాధాన్య ప్రమాద ప్రాంతాలు, 99 ట్రాఫిక్ ఉల్లంఘన ప్రాంతాలు, 66 పాదచారుల ప్రమాద ప్రాంతాలు ఉన్నట్లు కార్యాచరణ ప్రణాళికలో వెల్లడైంది.

**ప్రమాదాలపై సమగ్ర విశ్లేషణ.**
ప్రతి జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు, సమయాలు, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలు, రహదారి నిర్మాణం, ఇంజినీరింగ్ లోపాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని డీజీపీ సూచించారు. ప్రమాద ప్రాంతాల వివరాలను మార్గదర్శక్ పోర్టల్, సమాచార ఫలకంలో నమోదు చేసి, అందుబాటులో ఉన్న గణాంకాల ఆధారంగా నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**'4ఈ' విధానంతో ప్రమాదాల కట్టడి.**
రోడ్డు ప్రమాదాల నివారణకు విద్య, ఇంజినీరింగ్, అమలు, అత్యవసర సహాయం అనే నాలుగు అంశాలతో కూడిన '4ఈ' విధానాన్ని అమలు చేయనున్నట్లు డీజీపీ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులకు అత్యవసర వైద్యం అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రహదారి లోపాలను గుర్తించి సరిదిద్దాలని సూచించారు.



**ఏటా 1.75 లక్షల మంది మృతి.**
దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఏటా సుమారు 1.75 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. తెలంగాణలో ఏటా 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని పేర్కొన్నారు. ప్రమాద మరణాల్లో తెలంగాణ దేశంలో ఏడో స్థానంలో ఉందన్నారు.
రోడ్డు భద్రత నిర్వహణ విభాగం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనికి సంబంధించి త్వరలో ఉత్తర్వులు వెలువడనున్నాయని తెలిపారు.

**ప్రతి ప్రమాదాన్ని ఈ-డార్‌లో నమోదు చేయాలి.**
రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ ఎలక్ట్రానిక్ డిజిటల్ ప్రమాద నివేదికను నమోదు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. మార్గదర్శక్ పోర్టల్‌లో ప్రమాదాలు, క్షతగాత్రుల వివరాలతో పాటు ప్రమాద ప్రాంతాల భౌగోళిక గుర్తింపు ఫొటోలను నమోదు చేయాలని తెలిపారు. నవంబర్ 3న చెన్నైలో జరిగే సమావేశంలో తెలంగాణలో రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టిన చర్యలు, రూపొందించిన కార్యాచరణ ప్రణాళికపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీజీపీ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాల సంఖ్యతో పాటు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# రోడ్డు భద్రత నిబంధనలు డ్రైవర్లు తప్పక పాటించాల్సిందే: ఎస్పీ శరత్ చంద్ర పవర్:




**చిట్యాల అక్టోబర్ 7:** అతివేగం, నిద్రమత్తు, మద్యం సేవించి డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడితే ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్ హెచ్చరించారు. డ్రైవర్లు డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటిస్తూ సురక్షిత దూరం, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని సూచించారు. అరైవ్--అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా పోలీస్ శాఖ, సర్వేజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం వెలిమినేడు వద్ద ఎన్‌హెచ్--65పై భారీ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపు లోపాలు ఉన్న వారికి వైద్యుల సూచన మేరకు ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్యం రోడ్డు భద్రతలో అత్యంత కీలకమన్నారు. గతేడాది జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందారని, ఈ ఏడాది ఇప్పటివరకు హెల్మెట్ ధరించకపోవడంతో 32 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కే. శివరాం రెడ్డి, ఎస్‌బీ సీఐ నాగరాజు, ఎస్‌ఐలు వెంకట్‌రెడ్డి, విష్ణు, రిటైర్డ్ సీఐ అంజయ్య, సర్పంచ్ బొంత చంద్రారెడ్డి, సర్వేజన ఫౌండేషన్ ప్రతినిధి ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ప్రదీప్, పోలీస్, వైద్య సిబ్బంది, లారీ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు

# నూతన పెన్షన్ దరఖాస్తులను పరిశీలించిన డిఆర్డిఓ



**తుర్కపల్లి ,అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో నూతన పెన్షన్ దరఖాస్తులను డిఆర్డిఓ నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ దరఖాస్తులను గెజిటెడ్ అధికారులు పరిశీలించిన అనంతరం సూపర్ చెక్ లో భాగంగా బుధవారం పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్ ,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, పెన్షన్ దారులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**- 'పాజ్.. థింక్.. వెరిఫై' విధానాన్ని పాటించాలి**

**- సైబర్ జాగ్రూకత దివస్ పోస్టర్ ఆవిష్కరణ**






**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు సురక్షితమైన డిజిటల్ విధానాలను ప్రోత్సహించేందుకు సైబరాబాద్ పోలీసులు, ఎస్‌సీఎస్‌సీ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ జాగ్రూకత దివస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా సైబర్ వారియర్స్, వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్స్ డీసీపీ కె. పుష్ప మాట్లాడుతూ డిజిటల్ అరెస్ట్, యూపీఐ చెల్లింపులు, సెక్స్టార్షన్, ఆర్థిక, పెట్టుబడి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోసగాళ్లు భయం, అత్యాశ, అత్యవసర పరిస్థితి వంటి భావోద్వేగాలను ఉపయోగించుకుని బాధితులను మోసం చేస్తున్నారని తెలిపారు. అనుమానాస్పద ఫోన్‌కాల్స్, సందేశాలు, లింకులు, చెల్లింపు అభ్యర్థనలను ముందుగా ధృవీకరించాలని సూచించారు.ఎవరైనా పోలీసు లేదా ప్రభుత్వ అధికారిగా పరిచయం చేసుకుని బెదిరించినా భయపడకుండా సమాచారాన్ని ధృవీకరించాలని, అనుమానాస్పద లావాదేవీలకు దూరంగా ఉండాలని తెలిపారు. 'పాజ్.. థింక్.. వెరిఫై' విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్, ఎస్‌సీఎస్‌సీ చైర్మన్ డాక్టర్ ఎం. రమేష్ ఐపీఎస్ మాట్లాడుతూ సైబర్ మోసాలను అరికట్టడంలో ప్రజల అప్రమత్తత కీలకమన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు, పొరుగువారికి సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని సైబర్ వారియర్స్, వాలంటీర్లకు సూచించారు. అవసరం లేని మొబైల్ వినియోగాన్ని తగ్గించుకోవడంతో పాటు తెలియని లింకులపై క్లిక్ చేయడం, అనుమానాస్పద లావాదేవీలు నిర్వహించడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సీఎస్‌సీ డైరెక్టర్ రష్మి శ్రీవాస్తవ, అసోసియేట్ డైరెక్టర్ వై. భాను మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సైబర్ జాగ్రూకత దివస్ పోస్టర్‌ను డాక్టర్ ఎం. రమేష్ ఆవిష్కరించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోస్టర్ ద్వారా స్పష్టమైన భద్రతా సందేశాన్ని అందించారు.



# చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జయరపు శివ:



**చిట్యాల అక్టోబర్ 7 :** చిట్యాల మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిట్యాల పట్టణానికి చెందిన జయారపు శివ ఎన్నికైనట్టు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా జయరపు శివ మాట్లాడుతూ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలేష్ నేత,నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం కు మరియు చిట్యాల మండల అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య పట్టణ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు...

# నిజాయితీని చాటుకున్న సీపీఐ జిల్లా నాయకుడు అశోక్

## దొరికిన ఫోన్ చేర్యాల పోలీసులకు అందజేత

**చేర్యాల అక్టోబర్ 7:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ఓ గుర్తు తెలియని మొబైల్ ఫోన్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కు బుధవారం దొరికింది. అట్టి మొబైల్ ఫోన్ ను వెంటనే చేర్యాల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి ఏఎస్ఐ సదాశివ రావు కు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. మానవత్వంతో నిజాయితీ చాటుకున్న అశోక్ ను చేర్యాల పోలీసులు అభినందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తి వివరాలను ఆరా తీయగా వేచరేణి గ్రామానికి చెందిన చామంతుల సుధాకర్ గా గుర్తించారు. యజమానిని స్టేషన్ కు పిలిపించి ఫోన్ అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

# సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం




**తుర్కపల్లి , అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిఫ్టింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిఫ్టింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు

# వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

**జీవి మాల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**






**ఉప్పల్ : ప్రతినిధి శ్రవణ్ కుమార్ అక్టోబర్ 7 (పీపుల్స్ న్యూస్)** ఉప్పల్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీవీ మాల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మాల్ నిర్వాహకులు ఉమా మహేశ్వర్ రావు, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ వాణిజ్యపరంగానూ వేగంగా ముందుకు సాగుతోందన్నారు. పెరుగుతున్న జనాభా, స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన వ్యాపార సంస్థలు, షాపింగ్ కేంద్రాలు అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులు, మెరుగైన సేవలు అందించే వ్యాపార సంస్థలకు మంచి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభమైన జీవీ మాల్‌లో మంచి నాణ్యత కలిగిన బట్టలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. స్థానిక ప్రజలకు అవసరమైన దుస్తులు, ఇతర వస్తువులను ఒకే చోట అందించేలా మాల్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉప్పల్ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీవీ మాల్ ప్రజల ఆదరణ పొందుతూ వ్యాపార రంగంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నిర్వాహకులు వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు మెరుగైన సేవలు అందిస్తూ విశ్వసనీయతను పెంపొందించుకోవాలని సూచించారు. స్థానికంగా కొత్త వ్యాపారాలు ఏర్పడటం ద్వారా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ లీడర్ పిల్లి నాగరాజ్, మాల్ నిర్వాహకులు ఉమా మహేశ్వర్ రావు, కృష్ణమూర్తి, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు తదితరులు పాల్గొని నూతన జీవీ మాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.


# సర్పంచ్ కృషితో ప్రభుత్వ విప్ సహకారంతో సమస్యల పరిష్కారం





**తుర్కపల్లి , అక్టోబర్ 7** తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామంలో ప్రమాదకరమైన ఇనుప విద్యుత్ స్తంభాల సమస్య గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ కృషితో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కారం అయ్యింది. మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన సందర్భంగా ట్రాన్స్ఫారం షిఫ్టింగ్, అవసరమైన కొత్త ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాల సమస్యను గుర్తించారు. ఆయన ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతి వెంటనే స్పందించారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ట్రాన్స్ఫారం షిఫ్టింగ్ పనులు, ప్రమాదకరంగా ఉన్న 11 ఇనుప విద్యుత్తు స్తంభాలను తొలగించి వాటి స్థానంలో కొత్త సిమెంటు స్తంభాలను వేయించడం జరిగింది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు, విద్యుత్ శాఖ ఏఈ బిక్షపతికి సహకరించిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ తెలిపారు. గ్రామంలో గత కొన్నాళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న ఇనుప విద్యుత్తు స్తంభాల సమస్యను ఎట్టకేలకు పరిష్కారం లభించిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు


# ములుగు జిల్లాలో సైబర్ నేరాలపై అవగాహనకు ప్రత్యేక ప్రచారం

**- నకిలీ లోన్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్ పి కేకాన్ సుధీర్ రామనాథ్ ఐ పి ఎస్**






**ములుగు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 ( పీపుల్స్ న్యూస్)** సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన ( ఫ్రాడ్ గా ఫుల్ స్టాప్ ) కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సైబర్ మోసాల నివారణపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తక్షణ రుణాలు, తక్కువ వడ్డీ రుణాలు, నిమిషాల్లో లోన్ మంజూరు అంటూ సైబర్ నేరగాళ్లు ప్రజలను ఆకర్షించి, లోన్ ప్రాసెసింగ్ ఫీజు, అడ్వాన్స్ ఫీజు, జీఎస్టీ తదితర పేర్లతో ముందుగా డబ్బులు చెల్లించాలని కోరుతున్నారని తెలిపారు. ఇలాంటి నకిలీ లోన్ ఆఫర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "అత్యవసర పరిస్థితుల్లోనూ తొందరపడి ముందస్తు చెల్లింపులు చేయవద్దు. ముందుగా ఆఫర్‌ను పరిశీలించాలి, రుణదాత వివరాలను ధృవీకరించాలి, అధికారిక సంస్థల ద్వారా మాత్రమే రుణ సేవలను పొందాలి" అని ఎస్ పి సూచించారు.ప్రజలు అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా లోన్ యాప్‌లకు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపి లు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించవద్దని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని, అలాగే www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ డీసీఆర్‌బీ కిషోర్ కుమార్, ములుగు సీఐ దారం సురేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు, డీసీఆర్‌బీ ఎస్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వర్గ దృక్పథం లేకపోతే?




కర్మభూమి, వేదభూమి అని పిలువబడే మన దేశం, ఇంతకూ 'కుల సమాజమా?, వర్గ సమాజమా? ఈ చర్చ రెండు రాజకీయ సైద్ధాంతిక శిబిరాల మధ్య అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ అంశం గురించి ఒక విమర్శనాత్మక దృక్పథంతో, చారిత్రక కోణంలో గతితార్కికంగా చర్చించాల్సింది పోయి.. వితండ వాదాలతో, ఒంటెద్దు పోకడలతో, వ్యక్తి వాదాలకు ప్రాధాన్యతనిస్తూ.. మార్క్ –అంబేద్కర్ ఆలోచనా విధానాలకు మధ్య మరింత దూరం పెంచుతున్నారు, కొంతమంది మేధావులు! అయితే ఈ అంశం పట్ల ఎవరికెన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా, ఇది వర్గ సమాజమే! ఇంకా చెప్పాలంటే ఇది 'కులాధిపత్య వర్గ సమాజం!' ఇక్కడ కులంలో వర్గం ఉంది. వర్గంలో కులం ఉంది! వర్గమంటే దోపిడీ చేసే వర్గం, దోపిడీకి గురయ్యే వర్గం అని అర్థం. ఈ దోపిడీ వర్గం ఆధిపత్య కులాల్లో అత్యధిక శాతం ఉంటే, అణచివేత కులాల్లో తక్కువ శాతం ఉంది. రెండు శిబిరాల్లోనూ ఎక్కువ తక్కువ శాతంగా ఈ దోపిడీ వర్గం బహిరంగంగానూ, స్వాభావికంగానూ తిష్ట వేసి ఉంది!మరి ఈ దోపిడీ వర్గాన్ని, దాని స్వభావాన్ని ఎట్లా గుర్తించాలి అంటే, 'వర్గ దృక్పథం' అనే చైతన్య జ్ఞానాన్ని అలవర్చుకుని పరిశీలించడం ద్వారా మాత్రమే, మనం గుర్తించగలము! ఇంతకూ 'వర్గ దృక్పథం' అంటే ఏమిటి? సమాజాన్ని చారిత్రక పరిణామాల నేపథ్యంలో సామాజిక అంశాలను, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను, గతి తార్కికంగా విశ్లేషించి అర్థం చేసుకునే సైద్ధాంతిక దృక్పథమే – ఈ వర్గ దృక్పథం! దీన్నే 'శ్రామికవర్గ దృక్పథం, మార్క్సిస్టు వర్గ దృక్పథం' అని కూడా అంటారు. సమాజంలో నిరంతరం, ఉత్పత్తి శక్తుల (శ్రామిక వర్గ ప్రజల) శ్రమలను దోపిడీ చేసే ధనిక వర్గానికి –శ్రామిక వర్గ ప్రజలకు మధ్య జరిగే పోరాటాన్ని, గతి తార్కికంగా విశ్లేషించి అర్థం చేసుకునే దృక్పథమే ఈ వర్గ దృక్పథం! సమాజ సంపద కొందరి దగ్గరే ఏ విధంగా పోగు పడుతుందో, శాస్త్రీయంగా సైద్ధాంతికంగా తెలియజేప్పే ఆలోచన మార్గం ఇది! వ్యాపారాలు, రాజకీయాలు, భూ కబ్జాలు, శ్రమ దోపిడీ అనే సాధనాల ద్వారా.. నిరంతరం ఈ దోపిడీ వర్గాలు ఏ విధంగా దోపిడీ కొనసాగిస్తున్నాయో, ఏ విధంగా ప్రకృతి సంపదను సొంతం చేసుకుంటున్నాయో, ఏ విధంగా సమాజంలో సామాజిక సాంస్కృతిక అసమానతలను పెంచి పోషిస్తున్నాయో తెలియజెప్పే మార్గమే – ఈ వర్గ దృక్పథం!ఇంతకూ ఈ శ్రామిక వర్గ చైతన్యం మన నాయకుల్లో, ప్రజల్లో లేకపోతే ఏమవుతుంది అంటే.. 'వారిలో కులతత్వం బానిసత్వం పెరిగి, సమాజంలో మరింత సామాజిక అసమానతలు బలపడడానికి దోహదమవుతుంది! దోపిడీ చేసే వాళ్ళు మన కులపోల్లే కదా, మన వర్గపోళ్ళే కదా అనీ, సమర్థించుకునే బలహీనత ఏర్పడుతుంది! ఈ విధంగా ఈ 'దోపిడీ స్వభావ గుట్టును కనిపెట్టే' వర్గ చైతన్యమే మనలో లేకపోతే, ఈ దోపిడీ వర్గాలు పన్నే అమానవీయ కుతంత్రపు మాయాజాలం, మనకు ఎప్పటికీ అర్థం కాదు!' అయితే ఇది మార్క్సిస్టు సిద్ధాంతం కదా, మాకెందుకు అని ఎవరైనా భావిస్తే, మార్క్సిజం పట్ల వాళ్లకు సరైన అవగాహన లేదని అనుకోవాల్సి ఉంటుంది. మానవ సమాజం గురించి, ప్రకృతి గురించి; ఈ సమాజంలో ఏర్పడ్డ పేద –ధనిక వర్గాల పుట్టుక గురించి, సామాజిక అసమానతలు, అంటరానితనం గురించి.. అవి ఇంకా ఎందుకు కొనసాగుతున్నాయో, వాటి పరిష్కారం ఏమిటో గురించి శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా తెలియజేప్పే మార్గమే ఈ మార్క్సిస్టు వర్గ దృక్పథం! ప్రతి మనిషి ఈ దృక్పథాన్ని ఎందుకు తప్పనిసరిగా కలిగి ఉండాలో తెలుసుకోవాలంటే, ఈ రెండు చిన్న ఉదాహరణలు చెప్పుకుందాం.'అంతకుముందు ఎన్నో వివక్షలు, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు అనుభవించిన నా ప్రజలు.. రిజర్వేషన్లు అమలైన తర్వాత, ఆ రిజర్వేషన్ల ఫలాలను అనుభవిస్తూ, ఆర్థికంగా కొంత మెరుగైన జీవితం ఏర్పడేసరికి.. తమ జాతి ప్రజల విముక్తిని, రాజ్యాంగ స్ఫూహను, చివరికి నన్నూ నా మార్గాన్ని కూడా విస్మరించారు అనీ 'అంబేద్కర్ తన చివరి రోజుల్లో చాలా బాధపడ్డారు! అంటే అంబేద్కర్ 'వర్గ దృక్పథం' అనే పదం వాడకపోయినా, అతను ఫీలైన దాంట్లో ఉన్న అంతరార్థం ఇదే. స్వార్థం, అవినీతి, దోపిడీ, ఇలాంటి స్వభావాలు ఏర్పరచుకున్న వాళ్ళు.. అణచివేత కులాల్లో ఉన్నవాళ్లయినా సరే, వాళ్ల వల్ల సమాజానికి గానీ, తమ జాతి ప్రజలకు గానీ ఎలాంటి ఉపయోగం లేదు అనీ, అంబేద్కర్ ఆవేదనలో మనకు అర్థమవుతుంది. కాబట్టి ప్రజల్లో 'వర్గ దృక్పథ చైతన్యం' లేకపోతే, చివరకు అంబేద్కర్ చెప్పిన 'పే బ్యాక్ సొసైటీ' అనే నినాదం కూడా మనవాళ్లకు ఎప్పటికీ అర్థం కాదు!ఇక రెండవ ఉదాహరణ. మార్క్, అంబేద్కర్ పుట్టక ముందునుండే, సాధారణ ప్రజలకు నైతికపరమైన, న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు ఏం మాట్లాడతారంటే.. 'తమ్ముడు తనోడే అయినా, ధర్మం తప్పొదు!' అని అంటారు. అంటే దీని అర్థం.. 'స్వార్థంతో, దోపిడీ స్వభావంతో ఉన్న వాళ్ళు.. రక్తసంబంధీకులైనా సరే, బంధువులైన సరే, బయటి వాళ్లు అయినా సరే.. మనం వారిని గుర్తించాలి, ప్రశ్నించాలి, న్యాయబద్ధంగా వ్యవహరించాలి' అని అర్థం. మరి ఈ సామాజిక బాధ్యతను పెంపొందించే చైతన్యం ప్రజల్లో రావాలంటే.. కచ్చితంగా ప్రజల్లో 'వర్గ దృక్పథ చైతన్య జ్ఞానం' ఉండాలి! అందుకే సమాజ మార్పు కోసం అత్యంత నిజాయితీగా, నిబద్ధతగా ఉద్యమిస్తున్న మార్క్సిస్టుల్లో, అంబేద్కరిస్టుల్లో.. వర్గ దృక్పథాన్ని రాజ్యాంగ స్ఫూహను తప్పకుండా పెంపొందించుకోవాలి! నేడు ఆ దృక్పథం కొరవడడం వల్లే నిర్దిష్టమైన లక్ష్యాన్ని, నిర్దిష్టమైన పని విధానాన్ని ఏర్పరచుకోలేకపోతున్నారు! ప్రజలను సమీకరించలేకపోతున్నారు! సమాజంలో నెలకొన్న మనువాద భావజాల పరిస్థితులను, సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ విష సంస్కృతిని అర్థం చేసుకోలేకపోతున్నారు! ఇప్పటికైనా సామాజిక బుద్ధి జీవులందరూ ఈ అంశం పట్ల దృష్టి సారించి, ప్రజలను ఐక్యం చేసి.. ఐక్య ఉద్యమాలతో రాజ్యాధికారం దిశగా పయనించాల్సిన అవసరం ఉంది! భయంకరమైన మత ఉన్మాద ఫాసిజం, భారత దేశ ప్రజలను కబలిస్తున్న నేటి ఈ దుస్థితిలో.. ఆ ప్రమాదం బారిన పడకుండా ఉండేందుకు.. పార్టీలకు, సిద్ధాంతాలకు అతీతంగా, సామాజిక బాధ్యత ఉన్న ప్రగతిశీల శక్తులందరూ ఏకమై, ఐక్య పోరాటాలు చేయ వలసిన అవసరం ఉంది!

## ఢిల్లీలో కుప్పకూలిన మరో భవనం..

## శిథిలాల కింద పలువురు!

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో మరో భవనం కుప్పకూలిపోయింది. సీమాపురి ప్రాంతంలో నాలుగు అంతస్తుల భవనం కూలిన ఘటనలో.. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్లు సమాచారం. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు ప్రారంభించారు. పక్కనే ఉన్న రెండు మూవు ఇళ్లపైనా భవన శిథిలాలు పడినట్లు తెలిపారు. పలువురిని రక్షించి ఆసుపత్రులకు తరలించామని.. మరో ఇద్దరు, ముగ్గురు శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని భావిస్తున్నట్లు డిసిపి రాజేంద్ర ప్రసాద్ మీనా తెలిపారు. ఢిల్లీ–ఎన్‌సిఆర్ ప్రాంతంలో మంగళవారం రాత్రి భూప్రకంపనలు నమోదయ్యాయని, వాటి కారణంగా భవనానికి పగుళ్లు వచ్చాయని తెలుస్తోంది. అయితే, భవనం కూలిపోవడానికి గల అసలు కారణాలను విచారణ తర్వాత నిర్ధారిస్తామని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా.. నెల క్రితం ఢిల్లీలోని సత్యనికేతన్ ప్రాంతంలో ఓ భవనం కూలిన ఘటనలో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# అమెరికా కనుసన్నల్లో గ్రీన్‌ల్యాండ్




డొనాల్డ్ ట్రంప్ తన మొదటి అధ్యక్ష పదవీ కాలంలో డెన్మార్క్ ఆధీనం లోని గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవచ్చనే ఆకాంక్షను మొదటిసారి ప్రస్తావించారు. 2025 జనవరిలో తిరిగి వైట్‌హౌస్‌కు వచ్చిన తర్వాత కూడా ఆయన గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం విషయమై మరింత గట్టిగా మాట్లాడారు. 'ఎలాగైనా గ్రీన్‌ల్యాండ్‌ను అమెరికా భూభాగంగా చేసుకుంటాం' అని ప్రకటించారు. ఈ వ్యాఖ్యలు నాటోలో వ్యవస్థాపక సభ్యదేశమైన డెన్మార్క్‌తోపాటు, యూరప్ లోని అమెరికా మిత్రదేశాల్లో కూడా తీవ్ర అసంతృప్తిని కలిగించాయి. దీనికి ప్రతిస్పందనగా గ్రీన్‌ల్యాండ్‌పై తన సార్వభౌమాధికారాన్ని డెన్మార్క్ మళ్లీ స్పష్టం చేసింది. అయితే ఒక రాజీగా, గ్రీన్‌ల్యాండ్‌లో అమెరికా తన సైనిక ఉనికిని మరింత విస్తరించడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చింది. సెప్టెంబర్ 22న అమెరికా, డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ నాయకులు ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం 'గ్రీన్‌ల్యాండ్‌లో అవసరమైన చర్యలు తీసుకునేందుకు' అమెరికాకు అవకాశం ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు. డిమాండ్‌నుంచి కొంత వెనక్కి తగ్గినట్టు కనిపిస్తుంది. అదే సమయంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌కు ప్రధాన భద్రతా రక్షణదారుగా ఉండే పాత్రను మరోసారి బలపరుస్తుంది. ప్రస్తుతం అమెరికా గ్రీన్‌ల్యాండ్ లోని పిటుఫిక్ స్పేస్‌బేస్‌లో సుమారు 150 మంది సైనికులను మోహరించింది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా దక్షిణ గ్రీన్‌ల్యాండ్‌లోని నార్సర్సువాక్ ప్రాంతంలో సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో అక్కడ అమెరికాకు ఒక వైమానిక స్థావరం ఉండేది. అలాగే తూర్పు ప్రాంతం లోని మాస్టర్స్‌విగ్‌లో కూడా సైనిక సదుపాయాలను ఏర్పాటు చేయనుంది. 1951 లో అమెరికా డెన్మార్క్ మధ్య కుదిరిన భద్రతా ఒప్పందం ప్రకారం మంచుతో కప్పబడి ఉన్న గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను నిర్మించడానికి అమెరికాకు విస్తృత హక్కులు లభించాయి. రెండో ప్రపంచ యుద్ధం, ప్రచ్ఛన్న యుద్ధం కాలంలో అమెరికా గ్రీన్‌ల్యాండ్‌తో 30 కి పైగా సైనిక స్థావరాలు, ఇతర సైనిక కేంద్రాలను కలిగి ఉండేది. అయితే ముఖ్యంగా ప్రచ్ఛన్న యుద్ధం (కోల్డ్ వార్) ముగిసిన తరువాత వాటిలో చాలావరకు మూతపడ్డాయి. ఇటీవలి సంవత్సరాల్లో ఆర్కిటిక్ ప్రాంతంలో చైనా, రష్యా కార్యకలాపాలు పెరుగుతున్నాయని, గూఢచర్య కార్యకలాపాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై ట్రంప్ పరిపాలనా అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. మంచు కరుగుతున్న కారణంగా గతంలో చేరుకోవడం కష్టమయ్యే ప్రాంతాలు ఇప్పుడు అందుబాటు లోకి వస్తుండటంతో ఆర్కిటిక్ ప్రాంతం వ్యూహాత్మకంగా మరింత ముఖ్యమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా ఆ ప్రాంతంలో తన వ్యూహాత్మక స్థితిని బలోపేతం చేసుకోవాలని కోరుకుంటోంది. ఈ వ్యూహంలో గ్రీన్‌ల్యాండ్ కీలక పాత్ర పోషిస్తుందని అమెరికా భావిస్తోంది. ఆ ఒప్పందం ప్రకారం సుమారు 50,000 మంది జనాభా ఉన్న గ్రీన్‌ల్యాండ్ భవిష్యత్తులో స్వతంత్ర దేశంగా మారినా, అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని గౌరవిస్తూ నాటోలోనే కొనసాగుతుంది. మరో మాటలో చెప్పాలంటే, ఈ ఒప్పందం ద్వారా గ్రీన్‌ల్యాండ్ లోని సైనిక స్థావరాలను అమెరికా నిరవధికంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అలాగే నాటోలో లేని శత్రు లేదా ప్రత్యర్థి దేశాలు గ్రీన్‌ల్యాండ్‌లో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయకూడదని, అలాగే గ్రీన్‌ల్యాండ్ లోని సున్నితమైన రంగాల్లో ప్రధానంగా అరుదైన ఖనిజాలు పెట్టుబడులు పెట్టకూడదని, ఈ ఒప్పందం నిర్దేశిస్తుంది. డెన్మార్క్ ఇప్పటికే గ్రీన్‌ల్యాండ్‌లో చైనా పెట్టుబడులను అడ్డుకుంది. ఈ ఒప్పందం ఆ పరిమితిని అధికారికంగా స్థిరపరిచినట్టవుతుంది. అందువల్ల ఒప్పందం కాగితాలపై చూస్తే గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్ రాజ్యంలో స్వపరిపాలన కలిగిన స్వయం ప్రతిపత్తి ప్రాంతంగా కొనసాగవచ్చు. అదే సమయంలో, అమెరికా దాని ప్రధాన వ్యూహాత్మక రక్షణ భాగస్వామిగా ఉండి, గ్రీన్‌ల్యాండ్‌పై గణనీయమైన వ్యూహాత్మక ప్రభావాన్ని కలిగి ఉంటుంది. వాషింగ్టన్, నాటో, డెన్మార్క్‌లకు ఆమోదయోగ్యంగా ఉండే ఒక దౌత్యపరమైన ఏర్పాటుగా ఇది కనిపిస్తుంది. గ్రీన్‌ల్యాండ్ ద్వీపానికి ఒకవైపు అట్లాంటిక్, మరోవైపు ఆర్కిటిక్ జలాలు చుట్టుముట్టి ఉన్నాయి. వాతావరణ మార్పులకు, భూతాపానికి, ఆర్కిటిక్ సముద్రం లోని హిమానీ నదులు, మంచు ఫలకాలు కరుగుతుంటాయి. దీనివల్ల నౌకా రవాణాకు కొత్త మార్గాలు ఏర్పడుతుంటాయి. దీంతో సముద్ర వాణిజ్యం విస్తరించడానికి ఎక్కువగా వీలవుతుందని అమెరికా ఆశ పడుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో ఆర్కిటిక్ జలాల్లో నూతన నౌకా రవాణా మార్గాలను అభివృద్ధి చేయడానికి రష్యా, చైనా దేశాలు కూడా ఆరాటపడుతున్నాయి.

కానీ ఇప్పటి కొత్త ఒప్పందంతో ఆ దేశాల ప్రయత్నాలు సాగకపోవచ్చు. ఇదిలా ఉండగా గ్రీన్‌ల్యాండ్‌లో 35 కీలకమైన ఖనిజాల్లో 25 ముడి ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని 2025లో నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. ఎలక్ట్రిక్, వాహనాలు, బ్యాటరీల్లో ఈ ఖనిజాలను వినియోగిస్తారు.

అలాగే గ్రీన్‌ల్యాండ్ మంచు ఫలకలు కరుగుతుండడంతో చమురు, గ్యాస్, ఇతర కీలకమైన ఖనిజాలను తవ్వి తీయడం సులువవుతుంది. దీంతో చైనాకు గట్టిపోటీ ఇవ్వగలుగుతామని అమెరికా భావిస్తోంది. మొత్తం మీద గ్రీన్‌ల్యాండ్ స్వాధీనం సంగతి ఎలా ఉన్నా ఒప్పందంతో అనేక లాభాలు కలుగుతాయని అమెరికా ఆశిస్తోంది.

# మోడీ ఉంటే సాధ్యం కానిదేముంది?



పేదరికం శాశ్వతం అనుకున్నాం. నినాదాలు వచ్చాయి కానీ పేదరికం అలాగే ఉండి పోయింది. మోడీ ఒకే పథకంతో కాకుండా, బ్యాంకు ఖాతా, డిబిటి, ఇల్లు, మరుగు దొడ్డి, విద్యుత్, ఉజ్వల గ్యాస్, ఆహార భద్రత, ఆయుష్మాన్ భారత్ బీమాతో పేదల చుట్టూ భద్రతా వలయం అల్లి, అవకాశాలు ఇచ్చి 25కోట్ల మందిని బహుముఖ పేదరికం నుండి బయటకు తెచ్చారు. పద్మ అవార్డుల్లో కూడా మార్పు తెచ్చారు. ఢిల్లీలో పలుకుబడి ఉన్నవారికే కాకుండా, దేశం నలుమూలల్లో నిశ్శబ్దంగా సేవ చేసే, ఎవరికీ తెలియని నిజమైన హీరోలకు తొలిసారిగా గుర్తింపు లభించింది. దాదాపు ఆరు దశాబ్దాలుగా వేలాది ప్రాణాలు తీసిన నక్సలిజం సమస్యను భద్రత, అభివృద్ధి అనే ద్విముఖ వ్యూహంతో దాదాపు అంతం చేశారు. ఇక్కడ గమనించాల్సింది ప్రతి సమస్య పూర్తిగా పోయిందని కాదు. సమస్య ముందు మనం నిస్సహాయులం అనే పాత మనస్తత్వం పోయింది. కష్టమే మన విధిని నిర్ణయించదు అనే కొత్త ఆత్మవిశ్వాసం దేశంలో వచ్చింది. ప్రధాని నరేంద్ర మోడీ వారసత్వంగా వచ్చిన సవాళ్లను అంగీకరించే మనిషి కాదని నేను ఎప్పుడూ చెబుతాను. ప్రజా జీవితంలో పరిష్కరించలేని సమస్య అంటూ ఏమీ లేదని ఆయన నమ్ముతారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆయన చెప్పిన 'చల్తా హై' నుండి 'బదల్ సక్తా హై' అనే మాటే ఆయన విధానానికి సారాంశం. సమస్యతో రాజీ పడరు, ఇటుక ఇటుకగా పరిస్థితిని మారుస్తారు. నేను ఆయన్ను మొదట పార్టీ సంస్థలో, తరువాత ప్రభుత్వంలో సహచరుడిగా చూశాను. మాలాంటి దశాబ్దాల బిజెపి కార్యకర్తలకు ఆర్టికల్ 370, రామ జన్మభూమి రాజకీయ అంశాలు కావు, ప్రాణమున్న విశ్వాసాలు. వాటి కోసం త్యాగాలు చేశాం. నిజం చెప్పాలంటే, మా కార్యకర్తల్లోనే ఇవి మా జీవితకాలంలో తీరుతాయా అనే నిరాశ కలిగిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ వాటిని సాధ్యం చేశారు. రాజ్యాంగంలో తాత్కాలిక నిబంధనగా ఉన్న ఆర్టికల్ 370 ఏడు దశాబ్దాలుగా అసాధ్యంగా భావించబడింది. దాని రద్దు బిల్లు ఆమోదం పొందినప్పుడు రాజ్యసభకు అధ్యక్షత వహించే అదృష్టం నాకు దక్కింది. రామ జన్మభూమి ప్రయాణం ఇంకా పెద్దది. తరతరాల ఆశ 22 జనవరి 2024న అయోధ్యలో బాల రాముని దివ్య మందిరంగా నెరవేరింది. సంకల్పం, ధైర్యం, స్పష్టత, నిలకడ ఉంటే అసాధ్యం సుసాధ్యం అవుతుందనడానికి ఇవే నిదర్శనం. ఇది ఆయన ముఖ్యమంత్రి అయిన మొదటి నుంచే కనిపించింది. అక్టోబర్ 2001లో ఆయన బాధ్యతలు తీసుకునేనాటికి గుజరాత్ భూకంపంతో కుప్పకూలి ఉంది. కచ్ ప్రాంతాన్ని అందరూ వదిలేశారు. మొదటి పని నమ్మకాన్ని నిలపడమేనని గ్రహించి, తొలి దీపావళిని గాంధీనగర్‌లో కాకుండా కచ్ బాధిత కుటుంబాల మధ్య గడిపారు. సమస్యకు దూరంగా ఉండి నిర్వహించలేదు, సమస్య దగ్గరకే వెళ్లారు. ఫలితంగా కచ్ పర్యాటకం, పరిశ్రమ, వ్యవసాయంలో అద్భుతంగా ఎదిగింది. నీరు మరో శాశ్వత సవాలు. గుజరాత్‌లో చాలా ప్రాంతాలు తరతరాలుగా కరువును చూశాయి. 1961లో శంకుస్థాపన చేసిన సర్దార్ సరోవర్ ప్రాజెక్ట్ దశాబ్దాలుగా న్యాయ, సాంకేతిక చిక్కుల్లో ఆగిపోయింది. మోడీ ఏళ్ల తరబడి అడ్డంకులను దాటి డ్యామ్‌ను పూర్తి చేసి నర్మదా జలాలను నీటి కొరత ఉన్న ప్రాంతాలకు తీసుకెళ్లారు. పెద్ద డ్యామ్‌లే కాదు, వేలాది చెక్ డ్యాములతో నీటి సంరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చి రైతుల జీవితాల్లో మార్పు తెచ్చారు. 2014లో ప్రధానిగా బాధ్యతలు తీసుకునేనాటికి భారత్ 'ఫ్రాజైల్ ఫైవ్' లో ఉంది, బ్యాంకులు నిరర్థక ఆస్తులతో నిండిపోయాయి. అసెట్ క్వాలిటీ రివ్యూ, బ్యాంకింగ్ సంస్కరణలు, ఐబిసి కోడ్‌తో వ్యవస్థను శుభ్రం చేసి, నేడు ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న, త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపారు. అందరూ అసాధ్యం అనుకున్న జిఎస్‌టి ఏకాభిప్రాయాన్ని రాజకీయ పెట్టుబడి పెట్టి సాధించారు. డిజిటల్ పేమెంట్స్ కూడా అంతే. టెక్నాలజీ లేక కాదు, కోట్లాది మంది రోజువారీ అలవాటును మార్చడం అసలు సవాలు. వీధి వ్యాపారి డిజిటల్‌గా ఎలా మారతాడని ఎగతాళి చేశారు. కానీ ఆ ప్రవర్తనా మార్పును సాధించి నేడు భారత్‌ను ప్రపంచంలో నంబర్ వన్ డిజిటల్ పేమెంట్స్ దేశంగా నిలిపారు. పేదరికం శాశ్వతం అనుకున్నాం. నినాదాలు వచ్చాయి కానీ పేదరికం అలాగే ఉండిపోయింది. మోడీ ఒకే పథకంతో కాకుండా, బ్యాంకు ఖాతా, డిబిటి, ఇల్లు, మరుగుదొడ్డి, విద్యుత్, ఉజ్వల గ్యాస్, ఆహార భద్రత, ఆయుష్మాన్ భారత్ బీమాతో పేదల చుట్టూ భద్రతా వలయం అల్లి, అవకాశాలు ఇచ్చి 25 కోట్ల మందిని బహుముఖ పేదరికం నుండి బయటకు తెచ్చారు.

# నకిలీ మందుల కట్టడి ఎక్కడ?



కరోనా మహమ్మారి వ్యాపించిన సమయంలో 202122 లో కొవిషీల్డ్ వ్యాక్సిన్ దుష్ప్రభావంతో దాదాపు ఎనిమిది మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయిన భయంకర సంఘటన తెలిసిందే. దీనిపై ఆ కుటుంబాలు న్యాయపోరాటం సాగించాయి. అలాగే ఆస్ట్రాజెనెకా తయారు చేసిన ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్‌నుంచి తొలగించవలసి వచ్చింది. సరైన పరీక్షలు లేకుండానే ఈ వ్యాక్సిన్‌ను మార్కెట్ లోకి తీసుకు వచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఔషధాల నాణ్యతపై సమగ్ర పరిశీలన, పర్యవేక్షణ లేకపోవడంతో ఇలాంటి దుర్ఘటనలు జరుగుతుంటాయి. దేశంలో ప్రస్తుతం నకిలీ, నాసిరకం, కల్తీ లేదా కాలం చెల్లిన మందులకు సంబంధించిన సమస్యలు విపరీతంగా ఉంటున్నాయి. ఫార్మసీ ఆఫ్ ది వరల్డ్ (ప్రపంచ ఔషధ కేంద్రం)గా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకున్నప్పటికీ దానికి తగిన స్థాయిలో కఠినమైన పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, వ్యవస్థలు అమలు కావడం లేదు. ఇవి 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంపై ఉన్న నిబ్బరాన్ని దెబ్బతీస్తున్నాయి. మందుల నాణ్యత వల్లనే రోగుల జీవితాలు ఊపిరిపోసుకుంటాయి. నకిలీ మందులతో ప్రాణాలు పోతాయి. ఇటీవల కలుషితమైన దగ్గు మందుల (కఫ్ సిరప్స్) కారణంగా దేశం లోనే కాకుండా ప్రపంచం లోని ఇతర ప్రాంతాల్లో కూడా మరణాలు సంభవించడం ఎంతో ఆందోళన కలిగించింది. ఈ నేపథ్యంలో బెంగళూరు లోని నకిలీ మందుల రాకెట్ బయటపడడం సంచలనం కలిగించింది. కర్ణాటకలో దాదాపు 90కి పైగా ఆస్పత్రులు, క్లినిక్‌లు, మెడికల్ షాపులకు నకిలీ ప్రాణరక్షణ మందులు సరఫరా చేసిన రాకెట్ బయటపడింది. బెంగళూరు లోని ఒక ఫార్మసీతో కుమ్మక్కై ఇదంతా సాగించినట్టు అధికారులు గుర్తించగలిగారు.

గురువారం,
అక్టోబర్ 08, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆ పరమేశ్వరుని ఆలయంలో పూజలు చేస్తే- శని, రాహు, కేతు దోషాలు మటుమాయం!





చిత్రాచల్ శిఖరాలపై నవగ్రహాల రూపంలో పరమేశ్వరుడు కొలువై ఉన్నాడు. శివలింగాల రూపంలో వెలసిన నవగ్రహాలు, శివుడే నవగ్రహాలుగా మారిన వైనం ఇది. తొమ్మిది శివలింగాలు తొమ్మిది రంగుల వస్త్రాలతో అలంకారించి ఉంటాడు. సాధారణంగా ఆలయాల్లోని నవగ్రహాల మండపంలో ఆయా గ్రహాలకు అధిపతులైన సూర్యుడు, చంద్రుడు, రాహువు, శని, బృహస్పతి, బుధుడు, శుక్రుడు, కుజుడు, కేతువు విగ్రహాలను దర్శించి ప్రదక్షిణ నమస్కారాలు, అభిషేకాలు చేయడం ఆనవాయితీ. కానీ అసోం రాష్ట్రంలోని గువాహటిలోని చిత్రాచల్ శిఖరాలపై వెలసి ఉన్న నవగ్రహాల మందిరంలో మాత్రం సాక్షాత్తు పరమేశ్వరుడే నవగ్రహాల రూపంలో కొలువై పూజలందుకుంటున్నాడు. దేశంలోని అత్యంత ప్రసిద్ధ నవగ్రహ ఆలయాల్లో ఈ ఆలయం కూడా ఒకటి. ఈ అరుదైన, అద్భుతమైన ఆలయ విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆలయ విశిష్టత**

సాధారణంగా నవగ్రహ ఆలయాల్లో నవగ్రహాల విగ్రహాలు ఉంటాయి. కానీ ఈ నవగ్రహ ఆలయంలో మాత్రం నవగ్రహాలు విగ్రహాల రూపంలో కాకుండా, తొమ్మిది వేర్వేరు శివలింగాల రూపంలో కొలువై ఉండటం విశేషం.

**ఆలయ చరిత్ర**

పరమ శివుడు నవగ్రహాల రూపంలో కొలువై ఉన్న ఈ ఆలయం అస్సాంలోని అత్యంత పురాతన దేవాలయాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. ఈ ఆలయాన్ని మొదట ఎవరు స్థాపించారనే దానిపై కచ్చితమైన సమాచారం అందుబాటులో లేనప్పటికీ 16వ శతాబ్దంలో కోచ్ రాజులు మొదటిసారిగా ఈ ఆలయాన్ని నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. 1697వ సంవత్సరంలో సంభవించిన అతిపెద్ద భూకంపంలో ఈ ఆలయం తీవ్రంగా దెబ్బతింది. తదనంతర కాలంలో ఈ ప్రాంతాన్ని పరిపాలించిన అహోం స్వర్గదేవ్ రాజేశ్వర సింహ అనే రాజు 1752లో ఈ ఆలయాన్ని పునర్నిర్మించి ఆలయంలో శివలింగాల రూపంలో నవగ్రహాలను ప్రతిష్ఠించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది.

**గ్రహ దోషాలు పోగొట్టే గ్రహ లింగాలు**

ఈ ఆలయంలో శివలింగాల రూపంలో వెలసిన నవగ్రహాలను గ్రహ లింగాలని అంటారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ తొమ్మిది లింగాలు తొమ్మిది ఖగోళ గ్రహాలకు సంకేతమని భక్తులు భావిస్తారు. ఆ గ్రహాలకు సంకేతంగా తొమ్మిది శివలింగాలకు తొమ్మిది రంగు వస్త్రాలను ఆలయ అర్చకులు అలంకరించడం విశేషం.

**నవగ్రహాల విశేషాలు**

శివలింగాల రూపంలో కొలువై ఉన్న నవగ్రహాలలో మధ్యలో ఉన్న ప్రధాన లింగం గ్రహాధిపతి సూర్య భగవానుని సూచిస్తుంది. సూర్యునికి వృత్తాకార వలయంలో ఇతర నవగ్రహాలు కొలువై ఉంటారు.

శిల్పుఖరిఈ నవగ్రహ ఆలయానికి అనుసంధానంగా, దాని దక్షిణపు లోయలో ఒక నవకుణ్య చెరువును తవ్వారు. ఈ చెరువును శిల్పుఖురి అని పిలుస్తారు. నవగ్రహ లింగాల దర్శనానికి వచ్చిన భక్తులు ఈ చెరువులో స్నానం చేసి నవగ్రహ లింగాలను దర్శనం చేసుకోవడం ఆనవాయితీ!

**ఆలయ పూజావిధానాలు**

ఆలయంలో ప్రతిరోజు నవగ్రహాలకు నిత్య పూజలు జరుగుతాయి. అలాగే ఆదివారం సూర్యునికి, సోమవారం చంద్రునికి, మంగళవారం కుజునికి, బుధవారం బుధునికి, గురువారం బృహస్పతికి, శుక్రవారం శుక్రునికి, శనివారం శని భగవానునికి ఇలా ఆయా వారాలను అనుసరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయి.

**పర్వదినాలు- ప్రత్యేక పూజలు**

ఈ క్షేత్రంలో నిత్య పూజలతో పాటు ఆలయంలో జరిగే రోజువారీ నవగ్రహ పూజలతో పాటు, ప్రతి సంవత్సరం మాఘ, ఫాల్గుణ మాసాల్లో, సంక్రాంతి పర్వదినాలలో మూడు రోజుల పాటు మహా యజ్ఞం నిర్వహిస్తారు. అసోంలోని ఇతర శక్తి పీఠాలు, సిద్ధ పీఠాల మాదిరిగా ఈ ఆలయంలో యజ్ఞశాల లేదు. వివిధ గ్రహ లింగ పూజలతో పాటు, గ్రహ శాంతి హోమాలు, వివిధ రకాల నైవేద్యాలు, బలిదానాలు ఆయా సంప్రదాయాలను అనుసరించి నిర్వహిస్తుంటారు.

**గ్రహ దోష పరిహార పూజలు**

జాతకంలో నవగ్రహ దోషాలు ఉన్నవారు, శని దోషాలతో ఇబ్బంది పడేవారు, రాహు కేతు, కాలసర్ప దోష సమస్యలు ఉన్నవారు ఇక్కడ జరిగే విశేష పూజలు, గ్రహ దోష నివారణ పూజలు జరిపించుకోవడం వలన అన్ని రకాల గ్రహ దోషాల నుంచి ఉపశమనం పొందుతారని విశ్వాసం.

**ఎలా చేరుకోవాలి?**

దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి అసోంలోని గువాహటికి చేరుకోవడానికి రైలు, విమాన సౌకర్యాలున్నాయి. గువాహటి నగరంలోని

# చదువుతో పాటు ఆధ్యాత్మికత చింతన! - పిల్లలకు ఈ విషయాలు తప్పనిసరి నేర్పాల్సిందే!



పిల్లలకు చదువు ఎంత ప్రధానమో, ఆధ్యాత్మిక చింతన కూడా అంతే అవసరం. దీనివల్ల జీవితంలో సన్మార్గంలో నడవడంతో పాటు, సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి, ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత ఎలా పొందాలి లాంటి విషయాలు తెలుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, పిల్లలకు ఆధ్యాత్మిక చింతనను అలవర్చే క్రమంలో పేరెంట్స్ కొన్ని విషయాలు దృష్టిలో పెట్టుకోవాలని చెబుతున్నారు.ముందు మీరు తెలుసుకోండి! : కుటుంబపరంగా, సమాజపరంగా వివిధ ఆచారాలు, సంప్రదాయాలు పాటించడం మాములే! కానీ, ఈ రోజుల్లో చాలామంది వాటి అసలు అర్థం తెలుసుకోకుండా ఎవరికి వచ్చినట్టు వారు మార్చేస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు పాటించేస్తూ అసలు విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. కాబట్టి, ముందుగా మీరు పిల్లలకు ఏ విషయాలు నేర్పించాలనుకుంటున్నారో వాటి గురించి పూర్తిగా తెలుసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత పిల్లలకు నేర్పించడం వల్ల ఆయా ఆచారాలు, సంప్రదాయాలు వల్ల కలిగే లాభాలు ఏంటో వారు తెలుసుకోగలుగుతారని అంటునా న్రరు. తద్వారా వారికి క్రమేపీ ఆధ్యాత్మికత దిశగా ఆసక్తి కలుగుతుందని పేర్కొంటున్నారు. తిన్న తర్వాత నడక మంచిదట! - ఎందుకు? - నడవకపోతే ఏం జరుగుతుంది?కథలు చెప్పాలి : రామాయణం, మహాభారతం, మహాభాగవ తం మొదలైన వాటిలో ఉండే వివిధ అంశాల గురించి పిల్లలకు చిన్నచిన్న కథల రూపంలో చెప్పడం వల్ల వారిలో ఆధ్యాత్మిక భావన పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, జీవితంలో వచ్చే సవాళ్లను ఎలా ఎదుర్కోవాలి? వివిధ సందర్భాల్లో ఎలా ప్రవర్తించాలి వంటి ఎన్నో విషయాలు వారికి వ్యక్తిగత పాఠాలుగా ఉపయోగపడతాయని సూచిస్తున్నారు.చేసి పించాలి : మనం తెలుసుకోవాలనే కానీ ప్రతి మతంలోనూ ఎన్నో మంచి విషయాలు దాగి ఉంటాయి. అయితే, వాటిని పాటించే విషయంలో మాత్రం చాలా మంది పాటించారు. మీరు ఈ తప్పు చేయవద్దని నిపుణులు చెబుతున్నారు. మంచి

# జుట్టుకు నూనె రాస్తున్నారా? - ఈ పొరపాట్లు చేయొద్దంటున్న నిపుణులు!



జుట్టుకు నూనె రాయడం అనేది మన సంప్రదాయ కురుల సంరక్షణలో ఒక ముఖ్యమైన భాగం. ఇది పొడిబారిన జుట్టును మృదువుగా, సిల్కీగా మార్చడమే కాకుండా, తలస్నానం చేసేటప్పుడు వెంట్రుకల మధ్య రాపిడిని తగ్గిస్తుంది. అయితే, మీరు ఏ నూనెను ఎంచుకుంటున్నారు అనే దానితో పాటు, దానిని ఎలా అప్లై చేస్తున్నారు అనేది కూడా చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. కాబట్టి, జుట్టుకు నూనె రాసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

చిక్కులు తీయకుండా నూనె రాయడం : చిక్కులు ఉన్న జుట్టుకు నేరుగా నూనె రాయడం వల్ల ఎక్కువగా ఊడిపోవడం లేదా తెగిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి, కురులకు నూనె రాసుకునే ముందు జుట్టును మెల్లగా దువ్వుకుంటూ చిక్కులేకుండా చూసుకోవాలంటున్నారు. ఎప్పుడైనా జుట్టు చివరల నుంచి చిక్కులు తీయడం ప్రారంభించి, క్రమంగా పైకి వెళ్లడం మంచిదని.. అంతేకాకుండా, గట్టిగా ఉన్న చిక్కుల గుండా దువ్వెనను బలవంతంగా లాగడం వంటివి అస్సలు చేయకూడదంటున్నారు.

మాడుపై చాలా గట్టిగా రుద్దడం : తలకు ఎక్కువసేపు మసాజ్ చేయడం వల్ల నూనె మరింత బాగ పనిచేస్తుందని అనుకోవడం పొరపాటు అంటున్నారు నిపుణులు. మాడుపై ఎక్కువ ఒత్తిడి చేస్తే, అది కందిపోవడంతో పాటు చిన్నగీతలు పడవచ్చంటున్నారు. నూనెను నేరుగా తలపై పోయడానికి బదులుగా, వేలికొనలను ఉపయోగించి మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలని, ఆ తర్వాత వేళ్ల చివరలతో కొన్ని నిమిషాల పాటు తలపై మెల్లగా, వృత్తాకారంలో మసాజ్ చేయడం మంచిదంటున్నారు.చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? - 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!

అవసరానికి మించి ఎక్కువ నూనెను ఉపయోగించడం : జుట్టు మొత్తం నూనెతో తడిసిపోయేలా రాయడం వల్ల ఎలాంటి అదనపు ప్రయోజనాలు ఉండవంటున్నారు నిపుణులు. ఎక్కువ నూనె ఉపయోగించడం వల్ల మాడు, జుట్టు జిడ్డుగా, బరువుగా, బంకగా తయారవుతాయని, అంతేకాకుండా ఆ జిడ్డును వదిలించడానికి పదేపదే షాంపూ చేయాల్సి వస్తుందంటున్నారు. దీనివల్ల జుట్టులోని సహజసిద్ధమైన తేమ తగ్గిపోయి మాడు మరింత పొడిబారిపోతాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, జుట్టు పొడవు, మందం, పొడిదనాన్ని బట్టి తగినంత పరిమాణంలోనే నూనెను అప్లై నూనె రాసిన తర్వాత, చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా మెల్లగా అప్లై చేయాలని వివరిస్తున్నారు. అలాగే జుట్టుకు ఎక్కువగా అప్లై చేయకుండా, చివరలపై కొంచెం ఎక్కువ శ్రద్ధ పెట్టడం మంచిదని సూచిస్తున్నారు.

రాత్రంతా నూనెను అలాగే ఉంచడం : నూనె వల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు.బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయాలని అనుకుంటే, అది చాలా స్వల్పంగా, కేవలం గోరువెచ్చగా మాత్రమే ఉండేలా చూసుకోవాలంటున్నారు. బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం వల్ల స్కాల్ప్ మీది సున్నితమైన చర్మం దెబ్బతినొచ్చని చెబుతున్నారు.

జుట్టుకు నూనె రాసే సరైన పద్ధతి : ముందుగా జుట్టు చిక్కులను పూర్తిగా తొలగించుకోవాలి. ఆ తర్వాత తక్కువ పరిమాణంలో నూనెను తీసుకుని, మాడుపై వేర్వేరు భాగాలలో కొద్దికొద్దిగా అప్లై చేయాలి. ఆ తర్వాత వేలికొనలతో మాడును మెల్లగా, వృత్తకారంలో మసాజ్ చేయాలి. చేతులకు మిగిలిన నూనెను జుట్టు పొడవునా, చివరల వరకు రాయాల్ల పూర్తి ప్రయోజనం పొందడానికి దానిని రాత్రంతా అలాగే ఉంచుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. తలస్నానం చేయడానికి ముందు కొద్దిసేపు ఉంచితే సరిపోతుందంటున్నారు. ముఖ్యంగా, జిడ్డు గల మాడు, చుండ్రు లేదా తరచుగా తలలో దురద వచ్చే సమస్య ఉన్న వారికి రాత్రంతా నూనె ఉంచడం వల్ల సమస్య మరింత ఎక్కువ కావచ్చంటున్నారు. కాబట్టి, నూనె రాసిన తర్వాత తగినంత సమయం ఉంచి, ఆపై మైల్డ్ షాంపూతో తలస్నానం చేయడం మంచిదని వివరిస్తున్నారు.బాగా వేడిగా ఉన్న నూనెను రాసుకోవడం : జుట్టుకు రాసే నూనెను వేడి చేయడం అనేది కచ్చితంగా అవసరమేమీ కాదంటున్నారు. ఒకవేళ గోరువెచ్చని నూనెతో లి. ఆపై తగినంత సమయం ఉంచి, మైల్డ్ షాంపూతో తలస్నానం చేయాలి.

చీరుజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# కొత్త లైఫ్‌స్టైల్ ఫుడ్ 'సార్‌డో బ్రెడ్' - ఎందుకంత స్పెషల్?

ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు వేగంగా మారిపోతున్నాయి. ఆరోగ్యకరమైన జీవనశైలి కోరుకునేవారు, ఫిట్?నెస్ ప్రేమికులు ఉదయాన్నే బ్రెడ్? టోస్ట్, సాండ్?విచ్?లను అల్పాహారంగా తీసుకోవడం అలవాటు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు మిల్క్, బ్రౌన్ బ్రెడ్, మల్టీ గ్రెయిన్ బ్రెడ్?లే అందరికీ తెలుసు. మైదాతో చేసిన బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది కాకపోవడంతో, దీనికి ప్రత్యామ్నాయంగా ప్రపంచవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్నదే సార్?డో బ్రెడ్. సాధారణంగా బ్రెడ్?లను కృత్రిమ ఈస్ట్?ను ఉపయోగించి 2-3 గంటల వ్యవధిలో తయారుచేస్తారు. అయితే, సార్?డోను ఏళ్ల నాటి ప్రాచీన పద్ధతిలో కొన్ని రోజుల పాటు సహజసిద్ధంగా పులియబెట్టి చేయడం, ఆరోగ్య ప్రయోజనాలూ ఉండటంతో ఇప్పుడిది లైఫ్?స్టైల్ ఫుడ్?గా మారిపోయింది.



ఈ బ్రెడ్ ఇప్పుడు నయా ట్రెండ్ : గోధుమ పిండిని నీటితో కలిపి గాలిలోని సహజసిద్ధ బ్యాక్టీరియా, ఈస్ట్?తో పులిసేలా చేస్తారు. దీన్నే స్టార్టర్? అంటారు. దీనికి కొన్ని రోజుల పాటు కొత్త పిండి, ఉప్పు, నీటిని కలుపుతూ సాగే గుణం వచ్చే దాకా ఫెర్మెంటేషన్ చేస్తారు. ఆ తర్వాత కావాల్సిన ఆకారంలో మలిచి ఫ్రిజ్?లో కొన్ని గంటల పాటు పెడతారు. అనంతరం దాన్ని 230 డిగ్రీల సెల్సియస్ వద్ద ఒవెన్?లో వేడి చేస్తారు. ఈ సహజసిద్ధమైన ప్రక్రియతోనే సార్?డో బ్రెడ్?కు ప్రత్యేక రుచి, వాసన వస్తుంది. ఇది సాధారణ బ్రెడ్ కంటే ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది.

డైట్?గా : సార్?డో బ్రెడ్?కు ఆలివ్ ఆయిల్, టమోటా ముక్కలు, వెల్లుల్లి చేర్చి బ్రుషెట్టాలా, అవకాడో పేస్టు రాసి టోస్ట్?గా తింటున్నారు. అలాగే వెన్న, చీజ్, సూప్?తో సాండ్?విచ్?గానూ తీసుకుంటున్నారు. ఈ బ్రెడ్?లలో గోధుమ, మల్టీగ్రెయిన్, సీడెడ్, ఆలివ్, వాల్?నట్, క్రాన్?బెర్రీతో తయారు చేసిన రకాలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ బ్రెడ్ 400-500 గ్రాముల ధర రూ. 150-400 మధ్య ఉంటుంది.

చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? - 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!

ఆరోగ్య ప్రయోజనాలు :

సాధారణ బ్రెడ్?తో పోలిస్తే అది సులభంగా జీర్ణం అవుతుంది.

సహజసిద్ధంగా ఎక్కువ రోజులు పిండిని పులియబెట్టడంతో గ్లూటెన్ గుణాలు విచ్ఛిన్నమవుతాయి. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (+×) చాలా తక్కువ.

ఇది తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. కాబట్టి, మధుమేహం ఉన్నవారికి సార్?డో మంచి ఎంపిక.

దీన్ని పులియబెట్టే ప్రక్రియలో పిండిలోని ఫైటిక్ యాసిడ్ నశిస్తుంది. దీనివల్ల శరీరం జింక్, మెగ్నీషియం, ఐరన్ లాంటి ఖనిజాలను సులభంగా గ్రహిస్తుంది.

ఈ బ్రెడ్?లోని మంచి బ్యాక్టీరియా జీర్ణాశయం, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.కొత్త పిండి, ఉప్పు, నీటిని కలుపుతూ సాగే గుణం వచ్చే దాకా ఫెర్మెంటేషన్ చేస్తారు. ఆ తర్వాత కావాల్సిన ఆకారంలో మలిచి ఫ్రిజ్?లో కొన్ని గంటల పాటు పెడతారు. అనంతరం దాన్ని 230 డిగ్రీల సెల్సియస్ వద్ద ఒవెన్?లో వేడి చేస్తారు. ఈ సహజసిద్ధమైన ప్రక్రియతోనే సార్?డో బ్రెడ్?కు ప్రత్యేక రుచి, వాసన వస్తుంది. ఇది సాధారణ బ్రెడ్ కంటే ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది.

డైట్?గా : సార్?డో బ్రెడ్?కు ఆలివ్ ఆయిల్, టమోటా ముక్కలు, వెల్లుల్లి చేర్చి బ్రుషెట్టాలా, అవకాడో పేస్టు రాసి టోస్ట్?గా తింటున్నారు. అలాగే వెన్న, చీజ్, సూప్?తో సాండ్?విచ్?గానూ తీసుకుంటున్నారు. ఈ బ్రెడ్?లలో గోధుమ, మల్టీగ్రెయిన్, సీడెడ్, ఆలివ్, వాల్?నట్, క్రాన్?బెర్రీతో తయారు చేసిన రకాలు అందుబాటులో ఉంటున్నాయి. ఈ బ్రెడ్ 400-500 గ్రాముల ధర రూ. 150-400 మధ్య ఉంటుంది.

చిన్న వయసులోనే ముఖంపై ముడతలా? - 'వీటిని' మార్చుకుంటే సరిపోతుందట!

ఆరోగ్య ప్రయోజనాలు :

చీరుజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఆర్ఆర్ ప్యాకేజీ పనులు వేగవంతం చేసి నిర్వాసితులకు అందించాలి.
## ముదిత్ కుమార్ సింగ్(రిటైర్డ్), పోలవరం ఎన్ ఎం సి అడ్వైజర్ ఆర్ఆర్.



**ఏలూరు/జంగారెడ్డిగూడెం, అక్టోబరు 07:** జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి ఆర్‌డఆర్ కాలనీని బుధవారం పర్యవేక్షించి, అక్కడి అధికారులు మరియు గుత్తేదారులతో శ్రీ ముదిత్ కుమార్ సింగ్, ఐ.ఎఫ్.ఎస్.(రిటైర్డ్) సమీక్ష సమావేశాన్ని నిర్వహించి,కాలనీలో కొనసాగుతున్న నిర్మాణ పనులుపై సంతృప్తి వ్యక్తంపరిచారు. ఈ సందర్భంగా శ్రీ ముదిత్ కుమార్ సింగ్, ఐ.ఎఫ్.ఎస్.(రిటైర్డ్), మాట్లాడుతూ పనులు నాణ్యతను తనిఖీ చేసి, క్షేత్రస్థాయి సిబ్బందికి పలు సూచనలు జారీచేశామని అన్నారు. అన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేఅవుట్లలో రైన్ వాటరు హార్వెస్టింగు వ్యవస్థలను ఏర్పాటు చెయ్యాలని, ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుతో సమన్వయం చేసుకుని మొక్కలు విరివిగా పెంపకం చేపట్టాలని సూచించామని తెలిపాయి. పాఠశాల భవనం చుట్టూ ప్రహరీ గోడ లెవెలింగు, సైకిల్ స్టాండు, పాఠశాలకు అవసరమైన ఫర్నిచర్‌ను విద్యాశాఖతో సమన్వయం చేసుకుని అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని పరిశీలించి, వంటగదిలో గాలి, వెలుతురు కోసం కిటికీలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. లేఅవుటులో జరుగుతున్న పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి, లబ్ధిదారులు సౌర విద్యుత్తు ప్యానళ్లను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ల్యాబ్ టెస్ట్ సెంటర్‌ను కూడా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు మరియు గుత్తేదారులు నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి నిర్వాసితులకు ఇళ్లను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని మిగిలిన ఆర్ డ ఆర్ కాలనీలలో కూడా పనులను మరింత వేగవంతం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు, రాజమహేంద్రవరం వి.అభిషేక్, సూపరింటెండింగు ఇంజనరు శ్రీ సి.జయరామాచారి, గృహనిర్మాణ శాఖ పిడ జి.సత్యనారాయణ, ఐటిడిఏ పివో కె.రాములు నాయక్ , ఇఇలు, డిఇఇలు, మరియు ఇతర ఆర్‌డఆర్ ప్యాకేజీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల స్నేహపూర్వక జిల్లాగా ఎన్టీఆర్ జిలా

- **చిన్నారుల హక్కులకు రక్షణ, భవిష్యత్తుకు భరోసా**
- **విద్య, ఆరోగ్యం, పోషణతో పాటు భద్రతకు ప్రాధాన్యం**
- **రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు వెంకట పద్మలత**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి అధికారులతో భేటీ**



**విజయవాడ, అక్టోబర్ 07, 2026 :** బాలల హక్కులను పరిరక్షిస్తూ వారికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ ఎన్టీఆర్ జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు వెంకట పద్మలత, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె.జి.వెంకట పద్మలత బుధవారం విజయవాడలో పర్యటించారు. పలు విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. నలంద విద్యానికేతన్ సిబ్బందితో మాట్లాడి ప్రతి తరగతిగదిలో చైల్డ్ హెల్ప్ లైన్ నంబరు, సలహాల పెట్టె ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. తరువాత ప్రజాశక్తినగర్‌లోని అంగన్వాడీ కేంద్రాన్ని, సీవీఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో బాలల భిక్షాటనను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని, గ్రామ, వార్డు స్థాయిలో బాల్య వివాహాల పర్యవేక్షణ కమిటీలను మరింత బలోపేతం చేయాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన అన్ని సదుపాయాలు, సహకారం అందిస్తామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## పతకం ఒక్కటే కాదు పీ4 స్ఫూర్తికి ఘన విజయం



**విజయవాడ, అక్టోబర్ 07, 2026 :** కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో జి.కొండూరు మండలం, వెంకటాపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు సంకు కృపారావు బంగారు పతకం సాధించి ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారు. ఈ విజయం వెనుక ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం పీ4 స్ఫూర్తి పథం కూడా ఉంది. క్రీడాకారున్ని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం కలెక్టరేట్‌లో అభినందించారు. మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను ఇటీవల కృపారావు కుటుంబ సభ్యులు ఆశ్రయించారు. ప్రతిభకు ఆర్థిక పరిస్థితులు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ లక్ష్మీశ వెంటనే స్పందించి.. పీ4 ద్వారా సహకారం అందేలా చొరవచూపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమం ద్వారా మార్గదర్శిగా ముందుకు వచ్చిన సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను క్రీడాకారుడికి సహాయం అందించేలా అనుసంధానించి.. రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇప్పటికే వివిధ జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన కృపారావు కెనడాలో ఇటీవల జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా ఛాంపియన్ ఆఫ్‌ది ఛాంపియన్‌గా నిలిచారు. ఆయన సంకల్పం సాకారం కావాలని, ఆయన విజయంతో ఎన్టీఆర్ జిల్లా పేరు అంతర్జాతీయ క్రీడా వేదికపై మార్మోగాలని కలెక్టర్ లక్ష్మీశ గతంలో ఆకాంక్షించగా అది నేడు నిజమైంది.

## కుటుంబాన్ని కబలించిన రోడ్డు ప్రమాదం
## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతి



**మొయినాబాద్, అక్టోబర్07 :** రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని చిదిమేసింది.. మృత్యువు వారిని కబాలించి కుటుంబాన్ని చిన్నభిన్నం చేసింది. రోడ్డు ప్రమాదంలో భార్య, భర్త, కుమారుడు ముగ్గురు దుర్మరణం చెందాగా..కూతురు దావఖాన్ లో చికిత్స పొందుతుంది. గ్రామంలో వరుస శవయంత్రలు, అంత్యక్రియలు ప్రతి ఒక్కరిని కంట తడి పెట్టించాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ హృదయ విధారక రమైన సంఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మధు(35), భార్య సావిత్రి(31), కుమారుడు ధనుష్ (6), కూతురు అక్షితలు నలుగు మంగళవారం మధ్యాహ్నం చేవెళ్ల మం డల పరిధిలోని చన్వెల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో విందుకు వెళ్లారు. తిరిగి అదే రోజు రాత్రి మధు తన భార్య పిల్లల్తో కలిసి స్వగ్రామానికి బైక్ పై వస్తున్నాడు.చేవెళ్ల మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం గేట్ వరకు రాగానే గుర్తు తెలియను వాహనం ఢీకొట్టడంతో మధు, తన భార్య సావిత్రి, కొడుకు ధనుష్ ముగ్గురు దుర్మరణం చెందారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి ఆరుగురు అరెస్టు



**కామవరపుకోట, అక్టోబర్ 7:** పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు జూదరులను అరెస్టు చేసినట్టు తడికలపూడి ఎస్.ఐ వల్లీ పద్మ తెలిపారు. వివరాల ప్రకారం సీఐ ఎంవి. సుభాష్ ఆదేశాల ప్రకారం బుధవారం ఎస్.ఐ వల్లీ పద్మ సాగిపాడు పంచాయతీ పరిధిలో పేకాట ఆడుతున్న శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్టు తెలిపారు. జూదరుల వద్ద నుంచి రు. 3200 నగదుతో పాటు ఒక మోటార్ సైకిల్, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి న్యాయపరమైన చర్యలు చేపట్టినట్టు ఎస్.ఐ తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో జూదం ఆడుతున్నట్టు గుర్తిస్తే డయల్ 112 లేదా 9440796678 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఎస్.ఐ తెలిపారు.

## మీ ఆహార సేవకు అమ్మ ఆశీస్సులుండాలి..

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

- **దాతలు ముందుగా కలెక్టరేట్ (9154970454) నంబరులో సంప్రదించండి**
- **భక్తుల ఆరోగ్యం, భద్రత విషయంలో భాగస్వాములుకండి**



**విజయవాడ, అక్టోబర్ 07, 2026 :** ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ప్రభుత్వం అన్ని విధాలా పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని.. అయితే మరోవైపు స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు కూడా భక్తులకు బిస్కట్లు, ఇతర ఆహార పదార్థాలు పంపిణీ చేస్తుంటారని.. అయితే ఇలా పెద్ద మనసుతో, భక్తి భావంతో భక్తులకు ఆహార సేవ చేసేందుకు ముందుకొచ్చే వారు తొలుత కలెక్టరేట్ (91549 70454) నంబరులో సంప్రదించి, నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారమిక్కడ ఓ ప్రకటనలో కోరారు. భక్తుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను అధికారుల ధ్రువీకరణ అనంతరం నిర్వహించాలన్నారు. స్వచ్ఛందంగా సేవలందించేందుకు ముందుకొచ్చే వారికి అధికారులు తగిన మార్గదర్శకత్వం అందించడంతో పాటు, అవసరమైన భక్తులకు ఆహార పదార్థాలు చేరేలా సమన్వయం చేసి సహాయ సహకారాలు అందిస్తారని వివరించారు. అమ్మవారి సేవలో భక్తులు నిమగ్నమై ఉంటే.. ఆ భక్తులకు సేవలందిస్తున్న అధికార యంత్రాంగానికి సహకరిస్తూ, దసరా మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో స్వచ్ఛంద సేవా సంస్థలు, దాతలు కీలక భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు

## అందుబాటులో లేని వారు, వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు, మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువసార్లు నమోదైన వారు జాబితాపై మరోసారి ఇంటింటి పరిశీలన: జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ



**విజయవాడ: అక్టోబర్ 7, 2026.:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేషన్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారులు 2026 జూన్ 15వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి సందర్శన ద్వారా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఈ ప్రక్రియలో జిల్లాలో మొత్తం 1,23,714 మంది ఓటర్లు ఎ.ఎస్.డి.డి అందుబాటులో లేని వారు,-- వేరే ప్రాంతానికి తరలిపోయిన వారు, ఐఘుఃు -- మరణించిన వారు, ఒకటి కంటే ఎక్కువసార్లు నమోదైన వారు) జాబితాలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. అనంతరం జూలై 31,2026న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో జిల్లాలో మొత్తం 15,89,731 మంది ఓటర్లు నమోదై ఉన్నారని పేర్కొన్నారు. తదుపరి నోటీసుల ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 6, 2026 వరకు మరో 12,786 మంది అనర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ వివరాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ 16,2026న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హత కలిగిన ఒక్క వ్యక్తి కూడా ఓటరుగా నమోదు కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో ఎ.ఎస్.డి.డి జాబితాపై మరోసారి ఇంటింటి పరిశీలన నిర్వహించడంతో పాటు, కొత్త ఓటర్ల నమోదుకు మరియు ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన వ్యక్తులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 8,2026 నుంచి బూత్ స్థాయి అధికారులు ఎ.ఎస్.డి.డి జాబితాలోని తొలగించబడిన పేర్లకు సంబంధించి మరోసారి ఇంటింటి సందర్శన చేపడతారని తెలిపారు. పరిశీలనలో ఎవరైనా పొరపాటున ఓటర్ల జాబితా నుంచి తొలగించబడినట్లు తేలితే, వారి నుంచి వెంటనే ఫారం--6 ద్వారా ఓటరుగా నమోదు కోసం దరఖాస్తు స్వీకరించి, నిరంతర ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియలో భాగంగా వారికి ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఓటర్ల జాబితా నిరంతర నవీకరణ ప్రక్రియను ప్రతి సంవత్సరం జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1 మరియు అక్టోబర్ 1 తేదీలను అర్హత తేదీలుగా పరిగణిస్తూ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తుది ఓటర్ల జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు తమ అర్హతకు సంబంధించిన పత్రాలతో ఫారం--6 ద్వారా దరఖాస్తు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవచ్చని ఆయన సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కోరారు.

## చండూర్ సబ్‌స్టేషన్ ముట్టడించిన రైతులు 9 నుంచి 12 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్



**చిలిపిచెడ్, అక్టోబర్ 7:** విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లో-వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం చండూర్ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను రైతులు మంగళవారం ముట్టడించారు. వరి పంటలు చివరి దశలో ఉన్న సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో లో-వోల్టేజీతోపాటు తరచూ ట్రిప్పింగ్ జరుగుతోందని రైతులు తెలిపారు. దీంతో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సమస్య తలెత్తడంతో సాగునీరు అందించలేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. రోజుకు 9 నుంచి 12 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.సమస్యను ఇప్పటికే ఏఈ, ఏఈడీల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని ఆరోపించారు. విద్యుత్ సమస్య కారణంగా పంటలకు నష్టం వాటిల్లితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని స్పష్టం చేశారు.

## మహోత్సవాలకు మహా సన్నాహాలు.




- **మూడు ప్రధాన ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు**
- **ఎంతమంది వచ్చినా ఎక్కడా ఇబ్బంది లేకుండా సౌకర్యాలు**
- **అధికారులు ప్రణాళికాయుత సమన్వయంతో పనిచేయాలి**
- **ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ, అక్టోబర్ 07, 2026 :** విజయవాడకు ప్రత్యేకమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలతో పాటు సరస్ అజీవిక మేళా, విజయవాడ ఉత్సవ్--2.0 కూడా ఒకేసమయంలో జరగనున్న నేపథ్యంలో సమన్వయ శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని.. ఉత్సవాలను విజయవంతం చేయడంలో కీలక భాగస్వాములు కావాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులతో సమావేశ మయ్యారు. ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఈసారి వివిధ రాష్ట్రాల నుంచి కూడా ప్రముఖులు హాజరుకానున్నారని.. అదే సమయంలో సామాన్య భక్తులు, సందర్శకులకు పెద్దపీట వేస్తూ చేస్తున్న ఏర్పాట్లపై సమీక్షించారు. ఇంకా ఏవైనా పనులు మిగిలియుంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను ముందస్తు ప్రణాళికలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. భక్తులకు సంతృప్తికరమైన దర్శన అనుభవం కల్పించడంతో పాటు వారికి నగర పర్యటన ప్రత్యేక ఉత్సవాల ద్వారా మధురానుభూతులను మిగిల్చేలా చూడాలన్నారు. సరస్ మేళాలో దేశం నలుమూలల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళల ఉత్పత్తులతో దాదాపు 650 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని.. అదే విధంగా వినూత్న కార్యక్రమాలతో విజయవాడ ఉత్సవ్ వేదిక కానుందన్నారు. ప్రముఖుల పర్యటనలు, వేదికల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక పోటీలు, ఫుడ్ ఫెస్టివల్స్, క్రీడాపోటీలు తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. ప్రజల భాగస్వామ్యంతో ఉత్సవాల నిర్వహణను విజయవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పీవో ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో 19 యూనిట్ల ఏర్పాటు




**మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

- **మునగ ప్రాసెసింగ్‌తో రైతులకు మెరుగైన ఆదాయం**
- **యర్రావారిపాలెం, వీరబల్లి యూనిట్లు విజయవంతంపై హర్షం**
- **మునగ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం**

**అమరావతి, అక్టోబర్ 7 :** రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, రైతు ఉత్పత్తిదారుల సంస్థలను వ్యాపారపరంగా బలోపేతం చేయడం, గ్రామీణ మహిళలకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) ద్వారా మునగ విలువ ఆధారిత ప్రాసెసింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నాయని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు కేవలం మునగ ఆకుల విక్రయానికే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెటింగ్ ప్రక్రియల్లోనూ భాగస్వాములు అయ్యేలా రాష్ట్ర వ్యాప్తంగా 19 యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. వైఎస్సార్ కడప జిల్లా వీరబల్లి, తిరుపతి జిల్లా యర్రావారిపాలెంలో విజయవంతమైన మునగ ప్రాసెసింగ్ యూనిట్‌లను ఆదర్శంగా తీసుకుని ఈ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక వాతావరణం, సాగు విస్తీర్ణం, రైతుల ఆసక్తి, ముడిసరుకు లభ్యత మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలు సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ యూనిట్లను ఎంపిక చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తమిళనాడులోని పేరియకుళం హార్టికల్చర్ కళాశాల పరిశోధనా సంస్థ నుంచి అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన విత్తనాలను సేకరించి రైతులకు అందించడంతో పాటు, ప్రాసెసింగ్, నాణ్యత నియంత్రణ, మార్కెటింగ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అధ్యయన పర్యటనలు కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల తిరుపతి జిల్లా ఎర్రావారిపాలెం మండలంలో జీవనోపాధుల నిధుల సాయంతో ఏర్పాటు చేసిన ప్లాంట్ నుంచి రోజుకు 250 కేజీల మునగపొడి తయారు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. రైతు స్థాయిలో ఒక కేజీ మునగాకు ఉత్పత్తికి రు. 10 ఖర్చు చేస్తుంటే... రైతుల నుంచి ఫీూలు రు. 15కు కొనుగోలు చేస్తుండడంతో రైతులకు ప్రతి కేజీపై రు. 5 లాభం చేకూరుతుందని మంత్రి తెలిపారు. యర్రావారిపాలెంలో రూ.86.80 లక్షలతో ఏర్పాటు చేసిన యూనిట్ ద్వారా 300 ఎకరాల నుంచి మునగాకు సేకరణ జరుగుతోందన్నారు. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు రూ.1.30 లక్షల వరకు అభివృద్ధి సహాయం అందుతుందని.. రైతులకు ఈ మునగ సాగు ద్వారా నెలకురు. 5- 10 వేల మధ్యలో నికర ఆదాయం లభిస్తుందని మంత్రి తెలిపారు. దేశీయ, అంతర్జాతీయంగా మునగ పొడిని పోషకాహార ఉత్పత్తులు, హెల్త్ డ్రింక్స్, హెర్బల్ టీలు, న్యూట్రాస్యూటికల్స్, ఆయుర్వేద ఉత్పత్తులలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని...

సరైన ప్యాకేజీలతో ఈ కామర్స్ వేదికల ద్వారా వీటిని విక్రయించేం దుకు సమగ్ర మార్కెటింగ్ వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

## వరంగల్లో హైడ్రా తరహా ఆపరేషన్ పేదల ఇండ్లు కూల్చివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**వరంగల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి పేదల ఇండ్లను కూల్చేందుకు సిద్ధమైంది. హైడ్రా తరహాలో వరంగల్‌లో నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తున్నది. భద్రకాళి ఆలయ సమీపంలోని చెరబండ రాజు కాలనీలో అధికారుల సమక్షంలో పేదల ఇల్లు కూల్చివేస్తున్నారు.అడ్డుకున్న వాళ్లని పోలీసు బందోబస్తు మధ్యన అడ్డుకుంటున్నారు. పోలీసుల దౌర్జన్యంపై కాలనీ వాసులు తిరగబడ్డారు. భద్రకాళి ఆలయ సమీపంలోని చెరబండ రాజు కాలనీలో అధికారుల సమక్షంలో పేదల ఇల్లు కూల్చివేస్తున్నారు.మహిళలు సీఐ కరుణాకర్‌తో వాగ్వాదానికి దిగారు. సీఐ ఓవరాక్షన్ పై కన్నీరు మున్నీరవుతున్నారు. ఆందోళనకారులను పోలీసులు మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

గురువారం, అక్టోబర్ 08, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# 47 మందికి రూ.21.09 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



గన్నేరువరం మండలానికి సంబంధించి 27వ విడతలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఖాసీంపేట గ్రామంలోని రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.21.09 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ఈ సాయం కుటుంబాలకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.వీవో భవనం ప్రారంభం గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన అపూర్వ మహిళా సమాఖ్య సంఘ భవనాన్ని (వీవో భవనం) ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించిన ఆయన గ్రామీణ మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అనంతరం గన్నేరువరం మండలం నర్సింగపేటలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ ప్రత్యేక అధికారి సముద్రాల రామానుజాచార్యులు, ఇన్‌చార్జి ఎంపీడీవో వేమల సురేందర్, మండల తహసీల్దార్ ఇప్ప నరేందర్‌చారి, మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునీల్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముసుకు ఉపేందర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, స్థానిక సర్పంచ్ కర్నే చంద్రయ్య, ఉప సర్పంచ్ ఐలయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, జువ్వాడి మన్మోహన్‌రావు, అలవాల కోటి, మాతంగి అనిల్, అంతగిరి వినయ్‌కుమార్, పరిపూర్ణచారి, సంపత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లుల్లో క్యాన్సర్ అధ్యయనం ద్వారా మనుషుల్లో చికిత్స ముఖ్యమైన అంశాలు వెలుగులోకి



పిల్లుల్లో వచ్చే క్యాన్సర్‌కు సంబంధించిన జన్యుపరమైన మార్పులపై శాస్త్రవేత్తలు ఇప్పటివరకు పెద్దగా తెలియని అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ అధ్యయనంలో దాదాపు 500 పెంపుడు పిల్లుల్లోని క్యాన్సర్ కణితుల నమూనాలను పరిశీలించారు. ఐదు దేశాలకు చెందిన పిల్లుల నుంచి సేకరించిన కణితి నమూనాల్లో క్యాన్సర్ ఏర్పడడానికి, పెరగడానికి కారణమయ్యే జన్యు మార్పులను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. ఈ పరిశోధన ద్వారా పిల్లుల్లో క్యాన్సర్‌ను మరింత కచ్చితంగా గుర్తించి చికిత్స అందించేందుకు మార్గం సుగమం కావడంతో పాటు, మనుషుల్లో క్యాన్సర్ ఎలా అభివృద్ధి చెందుతుంది, మందులకు ఎలా స్పందిస్తుంది అనే అంశాలపై కూడా కొత్త అవగాహన లభించే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. పిల్లుల్లో క్యాన్సర్ అనారోగ్యం, మరణానికి ప్రధాన కారణాల్లో ఒకటైనా, మనుషులు లేదా కుక్కల్లో వచ్చే క్యాన్సర్‌తో పోలిస్తే పిల్లుల కణితుల్లోని జన్యు మార్పులపై ఇప్పటివరకు పరిమిత సమాచారం మాత్రమే ఉంది.క్యాన్సర్‌ను ప్రేరేపించే డ్రైవర్ జీన్స్..కణాల పెరుగుదల, విభజన, దెబ్బతిన్న కణాల మరమ్మత్తు, కణాల మరణాన్ని నియంత్రించే కొన్ని జన్యువుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పుడు క్యాన్సర్ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి క్యాన్సర్‌ను ప్రేరేపించే జన్యువులను క్యాన్సర్ డ్రైవర్ జీన్స్‌గా పిలుస్తారు. పిల్లుల్లో గుర్తించిన అనేక డ్రైవర్ జన్యువులు మనుషులు, కుక్కల్లో కనిపించే క్యాన్సర్లలోనూ ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా రొమ్ము కణజాలంలో ఏర్పడే దూకుడు స్వభావం కలిగిన కణితుల్లో ఎఫ్‌బీఎక్స్‌డబ్ల్యూ7 జన్యు మార్పు ఎక్కువగా కనిపించింది. పరిశీలించిన పిల్లుల రొమ్ము కణితుల్లో 50 శాతానికి పైగా ఈ జన్యువులో మార్పు ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా కణాల పెరుగుదల, విభజనకు సంబంధించిన ప్రోటీన్లను నియంత్రించడంలో ఈ జన్యువు సహాయపడుతుంది. ఇందులో మార్పులు వచ్చినప్పుడు కొన్ని వృద్ధిని ప్రోత్సహించే ప్రోటీన్లు పేరుకుపోయి క్యాన్సర్ కణాలు జీవించి, వ్యాప్తి చెందేందుకు సహాయపడే అవకాశం ఉంటుంది. మనుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్‌లో ఈ జన్యు మార్పులు అధ్వాన్నమైన ఫలితాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది.పిల్లులపై సైతం ప్రభావం..పిల్లులు మనుషులతో ఒకే వాతావరణంలో జీవించడం వల్ల ఈ పరిశోధనకు మరో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇంట్లో ఉపయోగించే కొన్ని రసాయనాలు, వాయు కాలుష్యం, పొగ వంటి పర్యావరణ ప్రభావాలకు పిల్లులు కూడా గురవుతాయి. అందువల్ల సహజంగా పిల్లుల్లో ఏర్పడే క్యాన్సర్‌ను అధ్యయనం చేయడం ద్వారా జన్యువులు, పర్యావరణం కలిసి క్యాన్సర్ ప్రమాదాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎఫ్‌బీఎక్స్‌డబ్ల్యూ7 జన్యువులో మార్పు ఉన్న పిల్లుల రొమ్ము కణితుల కణజాల నమూనాల్లో కొన్ని కీమోథెరపీ మందులు మెరుగ్గా పనిచేసినట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే ఈ ఫలితం కేవలం కణజాల నమూనాలపై మాత్రమే కనిపించింది. జీవించి ఉన్న పిల్లులు లేదా మనుషుల్లో ఇదే విధంగా పనిచేస్తుందని నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. అయినప్పటికీ, కణితిలోని జన్యు లక్షణాల ఆధారంగా సరైన చికిత్సను ఎంచుకునే ప్రెసిషన్ ఆంకాలజీ విధానానికి ఇది ఉపయోగపడే అవకాశం ఉంది.మనుషుల్లో క్యాన్సర్ పరిశోధనలకు దోహదం..ఈ పరిశోధన మనుషులు, జంతువుల వైద్య రంగాల మధ్య పరస్పర సహకారానికి కూడా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. పిల్లుల్లో సహజంగా ఏర్పడే క్యాన్సర్లను అధ్యయనం చేయడం ద్వారా లభించే సమాచారం భవిష్యత్తులో మనుషుల్లో క్యాన్సర్ పరిశోధనకు ఉపయోగపడుతుంది. అదే విధంగా మనుషుల్లో అభివృద్ధి చేసిన కొన్ని క్యాన్సర్ చికిత్సలను సహజంగా కణితులు ఏర్పడిన జంతువుల్లో పరిశీలించే అవకాశం కూడా ఉంటుంది. ఈ విధానాన్ని వన్ మెడిసిన్‌గా పేర్కొంటారు. పరిశోధకులు రూపొందించిన పిల్లుల క్యాన్సర్‌కు సంబంధించినఅందువల్ల సహజంగా జన్యు సమాచార వనరు ఇతర శాస్త్రవేత్తలకు కూడా అందుబాటులో ఉండనుంది.

దీని ద్వారా భవిష్యత్తులో పిల్లుల్లో క్యాన్సర్‌ను మరింత ముందుగానే గుర్తించడం, కణితి లక్షణాలకు అనుగుణంగా చికిత్సను ఎంచుకోవడం వంటి వ్యక్తిగతీకరించిన వైద్య విధానాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని పరిశోధకులు ఆశిస్తున్నారు.

# కోదాడ సబ్‌స్టేషన్ ముట్టడి అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**కోదాడ :** విద్యుత్ కోతల వల్ల చేతికొచ్చిన వరి పైర్లు ఎండిపోతున్నాయని ఆగ్రహిస్తూ కోదాడ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ నాయకత్వంలో రైతులు సబ్‌స్టేషన్ ముందు ట్రాక్టర్లను అడ్డుగా పెట్టి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడాపెడా విద్యుత్ కోతలు విధించడం వల్ల పొలాలకు నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల కారణంగా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 30 వేలచొప్పున పరిహారం చెల్లించాలని, అలాగే పంటలను కాపాడేందుకు వెంటనే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ నాయకత్వంలో రైతులు సబ్‌స్టేషన్ ముందు ట్రాక్టర్లను అడ్డుగా పెట్టి ఆందోళన చేపట్టారు.విద్యుత్ కోతలు విధించడం వల్ల పొలాలకు నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడాపెడా విద్యుత్ కోతలు విధించడం వల్ల పొలాలకు నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతర విద్యుత్ సరఫరా లేక రైతులు రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ అధికారులు స్పందించకుంటే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధరానలో రైతులు కమతం వెంకటరావు, కుటుంబరావు, సైదయ్య, సామినేని సుబ్బారావు, సతీష్, నగేష్, కనగాల పూర్ణ, కొండయ్య, నాగుల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు స్క్రీనింగ్‌తో ముప్పును తప్పించుకోవచ్చు



కొలొరెక్టల్ క్యాన్సర్.. ఇది చాపకింద నీరులా వ్యాపిస్తూ పెద్దపేగు, మలాశయాన్ని కమ్మేస్తున్నది. శరీరంలో నెమ్మదిగా వృద్ధి చెందే ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలను తోడేస్తుంది. అయితే ఈ వ్యాధి క్యాన్సర్‌గా మారడానికి ముందు అంటే ప్రారంభ దశలో పాలిప్‌లు ఏర్పడతాయి. ఈ పాలిప్‌ల దశ నుంచి నెమ్మదిగా రూపాంతరం చెందుతూ క్యాన్సర్‌గా పరిణమిస్తుంది. దీనికి కొంత సమయం పడుతుంది. ఆ సమయమే రోగి జీవిత కాలాన్ని పెంచడానికి అత్యంత కీలకమైన అవకాశాన్ని కల్పిస్తుంది. ఈ సమయంలో స్క్రీనింగ్ పరీక్షల ద్వారా పాలిప్‌లను గుర్తించి తొలగించడం లేదా క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే ఉత్తమ ఫలితాలు ఉంటాయి. అసలు ఈ కొలొరెక్టల్ క్యాన్సర్‌ను ఎప్పుడు గుర్తించాలి, ఎలా గుర్తించాలి, ముందస్తు స్క్రీనింగ్ వల్ల రోగికి కలిగే ప్రయోజనాలు ఏంటి తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం.కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా రెండు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయి.1. క్యాన్సర్‌గా మారే అవకాశం ఉన్న పాలిప్‌లను ముందుగానే గుర్తించి తొలగించవచ్చు. 2. ఇప్పటికే క్యాన్సర్ ఏర్పడితే తొలిదశలో గుర్తించి చికిత్స ప్రారంభించవచ్చు. దీంతో క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని తగ్గించడంతో పాటు, క్యాన్సర్ వచ్చిన వారిలో మరణాల ప్రమాదాన్ని కూడా నివారించవచ్చు. కొలొనోస్కోపీ.. సమగ్ర పరీక్ష కొలొనోస్కోపీ కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌లో విస్తృతంగా ఉపయోగించే పరీక్ష. గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ నిర్వహించే ఈ ప్రక్రియలో ప్రత్యేక కెమెరా సహాయంతో పెద్దపేగు, మలాశయం మొత్తం భాగాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తారు. ఇతర స్క్రీనింగ్ పరీక్షల్లో అసాధారణ ఫలితాలు వచ్చినప్పుడు కూడా కొలొనోస్కోపీ అవసరం పడవచ్చు. పాలిప్‌లు కనిపిస్తే పరీక్ష సమయంలోనే వాటిని తొలగించే అవకాశం ఉండటం దీని ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి. సాధారణ రిస్ ఉన్న వ్యక్తుల్లో కొలొనోస్కోపీ ఫలితాలు సాధారణంగా ఉంటే, తదుపరి పరీక్షకు 10 సంవత్సరాల విరామం ఉండవచ్చు. అయితే ఇతర స్క్రీనింగ్ పరీక్షలతో పోలిస్తే కొలొనోస్కోపీ పరీక్షలో పాలిప్ తొలగించినప్పుడు రక్తస్రావం లేదా పేగు గోడకు గాయం లాంటి సమస్యలు అరుదుగా సంభవించే అవకాశాలు ఉంటాయి. ఫ్లెక్సిబుల్ సిగ్మాయిడోస్కోపీ ఈ పరీక్ష కొలొనోస్కోపీకి దగ్గరగా ఉన్నప్పటికీ మొత్తం పెద్దపేగును పరిశీలించదు. ప్రధానంగా మలాశయం, పెద్దపేగు దిగువ భాగాన్ని స్కాన్ చేస్తుంది. గతంలో ఇది సాధారణ స్క్రీనింగ్ పద్ధతిగా ఉండేది. అయితే ప్రస్తుతం కొలొనోస్కోపీ అందుబాటులోకి రావడంతో దీని వినియోగం గణనీయంగా తగ్గింది.వర్చువల్ కొలొనోస్కోపీకంప్యూటెడ్ టోమోగ్రాఫిక్ కొలొనోగ్రఫీ (సీటీసీ)ని వర్చువల్ కొలొనోస్కోపీ అని కూడా అంటారు. ప్రత్యేక ఎక్స్ రే, కంప్యూటర్ సాంకేతికతతో పెద్దపేగు, మలాశయానికి రెండు లేదా మూడు పరిమాణాల్లో చిత్రాలను రూపొందిస్తారు. కొలొనోస్కోపీ కంటే ఇది తకువ ఇన్వేసివ్ పరీక్ష. సాధారణంగా తకువ సమయంలో పూర్తవుతుంది. కోలుకోవడానికి ప్రత్యేక సమయం అవసరం ఉండదు. అయితే చిన్న పాలిప్‌లను గుర్తించడంలో కొలొనోస్కోపీతో పోలిస్తే దీని సామర్థ్యం తకువగా ఉండవచ్చు. అలాగే ఇతర అవయవాల్లో అనుకోకుండా కనిపించే మార్పుల కారణంగా అవసరం లేని అదనపు పరీక్షలు చేయించుకోవాల్సి రావచ్చు.స్టూల్ టెస్టులతోనూ..కొలొరెక్టల్ క్యాన్సర్, పెద్ద పాలిప్‌లు కొన్ని సందర్భాల్లో పేగులోకి స్వల్పంగా రక్తస్రావం కలిగిస్తాయి. ఈ రక్తం కంటికి కనిపించకపోయినా ప్రత్యేక స్టూల్ పరీక్షల ద్వారా గుర్తించవచ్చు. స్టూల్ టెస్ట్‌లో ఫలితం పాజిటివ్‌గా వస్తే తదుపరి నిర్ధారణ కోసం సాధారణంగా కొలొనోస్కోపీ చేయాల్సి ఉంటుంది.గ్వాయక్ ఆధారిత ఎఫ్ఓబీటీ: గ్వాయక్ ఆధారిత ఫీకల్ ఆకల్ట్ బ్లడ్ టెస్ట్ రసాయన చర్య ద్వారా మలంలో దాగి ఉన్న రక్తాన్ని గుర్తిస్తుంది. క్యాన్సర్ కారణంగా రక్తస్రావం ప్రతిసారీ కనిపించకపోవచ్చు. అందుకని కచ్చితత్వం కోసం నిర్ణీత వ్యవధుల్లో పునరావృత పరీక్షలు అవసరం కావచ్చు. ఈ పరీక్షకు ముందు కొన్ని ఆహారాలు, మందులకు సంబంధించిన పరిమితులు పాటించాల్సి రావచ్చు. అందువల్ల పరీక్షకు ముందు వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలి.ఎఫ్ఐటీ.. సులభమైన స్టూల్ పరీక్ష: ఫీకల్ ఇమ్యూనో కెమికల్ టెస్ట్ (ఎఫ్ఐటీ) మలంలో దాగి ఉన్న మానవ రక్తంలోని హిమోగ్లోబిన్‌ను యాంటీబాడీల ద్వారా గుర్తిస్తుందితో పోలిస్తే ఎఫ్ఐటీకి సాధారణంగా ఆహారపరమైన ప్రత్యేక పరిమితులు అవసరం ఉండవు. అలాగే తకువ నమూనాలతో పరీక్ష నిర్వహించే అవకాశం ఉండటం వల్ల రోగులకు మరింత సౌకర్యంగా ఉంటుంది. అయితే (ఫిట్) పాజిటివ్‌గా వస్తే దానిని తుది నిర్ధారణగా భావించకూడదు. తదుపరి వైద్య మూల్యాం కనం, అవసరమైతే కొలొనోస్కోపీ చేయించుకోవాలి.ఫిట్- డీఎన్ఏ పరీక్ష: ఫిట్-డీఎన్ఏ పరీక్ష మలంలో రక్తాన్ని గుర్తించడంతో పాటు, పేగు నుంచి విడిపోయే కణాల్లో ఉండే కొన్ని జన్యు మార్పులను కూడా గుర్తిస్తుంది. పెద్ద పాలిప్‌లు, కొలొరెక్టల్ క్యాన్సర్‌ను గుర్తించడంలో ఇది ఫిట్ కంటే మెరుగైన ఫలితాలు ఇస్తుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే తప్పుడు పాజిటివ్ ఫలితాలు ఎకువగా రావచ్చని గుర్తుంచుకోవాలి. అలాంటి సందర్భాల్లో అదనంగా మరోసారి కొలొనోస్కోపీ అవసరం కావచ్చు.ముందస్తు స్క్రీనింగ్ ఎవరికి అవసరం?సాధారణ రిస్ ఉన్నవారిలో కొలొరెక్టల్ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను సాధారణంగా మధ్య వయసు నుంచి ప్రారంభించాలని మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. అయితే కుటుంబంలో కొలొరెక్టల్ క్యాన్సర్ చరిత్ర ఉన్నవారు, కొన్ని జన్యుపరమైన పరిస్థితులు లేదా ఇతర వైద్యపరమైన రిస్ కారకాలు ఉన్న వారికి స్క్రీనింగ్‌ను మరింత ముందుగానే ప్రారంభించాల్సి రావచ్చు. స్క్రీనింగ్ ప్రారంభించే వయసు, ఏ పరీక్ష చేయాలి, ఎంత వ్యవధికి ఒకసారి చేయాలి అనే అంశాలు రోగి వ్యక్తిగత రిస్‌పై ఆధారపడి ఉంటాయి. అందువల్ల కుటుంబ చరిత్ర లేదా ఇతర రిస్ కారకాలు ఉన్నవారు వైద్యులను సంప్రదించి వ్యక్తిగత స్క్రీనింగ్ ప్రణాళిక రూపొందించుకోవడం ఉత్తమం. ముప్పును తగ్గించవచ్చు కొలొరెక్టల్ క్యాన్సర్‌ను పూర్తిగా నిరోధించలేకపోయినా, ముందస్తు స్క్రీనింగ్‌తో దాని ముప్పును గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది. ముఖ్యంగా క్యాన్సర్‌గా మారకముందే పాలిప్‌లను గుర్తించి తొలగించడం, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించడం చికిత్స ఫలితాలను మెరుగుపరుస్తుంది. వయసు, కుటుంబ చరిత్ర, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి వైద్యుల సలహాతో సరైన స్క్రీనింగ్ పరీక్షను ఎంచుకోవడం అత్యంత ముఖ్యం.

# క్యాన్సర్ కణాలపై ఎంఆర్-లినాక్ అస్త్రం



క్యాన్సర్ చికిత్సలో సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నది. అత్యంత కచ్చితత్వంతో రేడియేషన్ చికిత్సఅందించే నెక్ట్స్ జనరేషన్ అడాప్టివ్ రేడియోథెరపీ విధానం హైదరాబాద్‌లో అందుబాటులోకి వచ్చింది. యశోద హైటెక్ సిటీ ఆసుపత్రిలో అత్యాధునిక ఎంఆర్-లినాక్ సాంకేతికత ఆధారంగా క్యాన్సర్ చికిత్సను అందిస్తున్నారు. రేడియేషన్ థెరపీతోపాటు ఎంఆర్ఐ ఇమేజింగ్ సామర్థ్యాన్ని సమన్వయం చేసే ఈ విధానం, చికిత్స సమయంలో కణితి స్థానం, పరిమాణం, కదలికల్లో వచ్చే మార్పులను పరిగణనలోకి తీసుకుని చికిత్సా ప్రణాళికను సర్దుబాటుచేయడానికి వైద్యులకు సహాయపడుతుంది.సాంప్రదాయ రేడియోథెరపీలో సాధారణంగా చికిత్స ప్రారంభానికి ముందు తీసిన సిటి స్కాన్ ఆధారంగా ఒక చికిత్సా ప్రణాళిక రూపొందిస్తారు. అయితే చికిత్స కొనసాగుతున్న సమయంలో కణితి పరిమాణం, ఆకారం లేదా శరీరంలోని అవయవాల స్థానం మారే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఊపిరితిత్తులు, కాలేయం, ప్యాంక్రియాస్ వంటి అవయవాలు శ్వాసతో నిరంతరం కదులుతూ ఉంటాయి. ఇలాంటి మార్పులను దృష్టిలో ఉంచుకుని ఎంఆర్-లినాక్ సాంకేతికతలో ప్రతి చికిత్సా సెషన్‌కు ముందు తాజా చిత్రాలను తీసుకుని కణితి ప్రస్తుత స్థితిని అంచనా వేయవచ్చు. ఆ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని చికిత్సా ప్రణాళికను అవసరానికి అనుగుణంగా మార్చే అడాప్టివ్ రేడియోథెరపీ విధానం అమలు చేస్తారు. దీంతో కణితిని లక్ష్యంగా చేసుకుని రేడియేషన్‌ను మరింత కచ్చితంగా అందించేందుకు అవకాశం ఉంటుంది.రియల్‌టైమ్ ట్రాకింగ్..ఎంఆర్-లినాక్ విధానంలో ఇమేజింగ్ సహాయంతో చికిత్స సమయంలో కణితి కదలికలను గమనించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా శ్వాసతో కదిలే అవయవాల్లోని కణితులకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. కణితి స్థానంలో మార్పులు కనిపించినప్పుడు, చికిత్సను అందించే విధానాన్ని అవసరానికి అనుగుణంగా సర్దుబాటు చేయవచ్చు. దీంతో ఆరోగ్యకరమైన కణజాలంపై అనవసరమైన రేడియేషన్ ప్రభావాన్ని తగ్గించడమే లక్ష్యంగా చికిత్సా ప్రణాళికను రూపొందిస్తారు. అయితే ప్రతి రోగికీ ఈ విధానం అనుకూలంగా ఉండకపోవచ్చని, క్యాన్సర్ రకం, దశ, కణితి స్థానం, రోగి ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలను పరిశీలించిన తర్వాతే చికిత్సా విధానాన్ని వైద్యులు నిర్ణయిస్తారు.02వేగవంతమైన రీ-ప్లానింగ్ ఈ ఆధునిక విధానంలో కృత్రిమ మేధస్సు అధునాతన ఇమేజింగ్, కంప్యూటర్ ఆధారిత చికిత్సా ప్రణాళిక వంటి సాంకేతికతలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. తాజా స్కాన్‌ల ఆధారంగా చికిత్సా ప్రణాళికలో అవసరమైన మార్పులను వేగంగా గుర్తించి, వైద్య బృందం పర్యవేక్షణలో తగిన రీ-ప్లానింగ్ చేయడానికి ఈ సాంకేతికతలు సహాయపడతాయి. దీని ప్రధాన ఉద్దేశం కణితిని కచ్చితంగా లక్ష్యంగా చేసుకుంటూనే, దాని చుట్టూ ఉన్న ఆరోగ్యకరమైన అవయవాలు, కణజాలాలకు రేడియేషన్‌ను సాధ్యమైనంత వరకు పరిమితం చేయడం.తక్కువ సెషన్లలో చికిత్స అధునాతన రేడియోథెరపీ విధానాల్లో భాగమైన స్టీరియోటాక్టిక్ బాడీ రేడియోథెరపీ వంటి పద్ధతులతో ఎంపిక చేసిన రోగులకు తక్కువ సెషన్లలో అధిక కచ్చితత్వంతో రేడియేషన్ అందించే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో గతంలో ఎక్కువ సంఖ్యలో సెషన్లు అవసరమైన చికిత్సలను, రోగి పరిస్థితి, కణితి లక్షణాలకు అనుగుణంగా తక్కువ సెషన్లలో పూర్తి చేసే అవకాశం ఉంటుంది.ఉదాహరణకు, ఎంపిక చేసిన ప్రోస్టేట్ క్యాన్సర్ రోగులకు ఐదు సెషన్ల వంటి తక్కువ వ్యవధి చికిత్సా విధానాలు ఉపయోగించవచ్చు. అలాగే మెదడులో కొన్ని చిన్న, నిర్దుష్ట కణితులు లేదా ఇతర లక్షిత ప్రాంతాల్లో ఒక్క సెషన్‌లోనే అధిక మోతాదు రేడియేషన్ అందించే స్టీరియోటాక్టిక్ రేడియోథెరపీ విధానాలను వైద్యులు పరిగణించవచ్చు. అయితే చికిత్స సెషన్ల సంఖ్య ప్రతి రోగి పరిస్థితిని బట్టి మారుతుంది.01పలు రకాల క్యాన్సర్లలో వినియోగం ఎంఆర్-లినాక్ ఆధారిత అడాప్టివ్ రేడియోథెరపీని ముఖ్యంగా శరీరంలో కదలికలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని కణితులకు, అలాగే అత్యంత కచ్చితత్వం అవసరమయ్యే క్యాన్సర్ చికిత్సల్లో ఉపయోగించవచ్చు. ఊపిరితిత్తులు, కాలేయం, ప్యాంక్రియాస్, ప్రోస్టేట్ వంటి అవయవాల్లోని క్యాన్సర్లతో పాటు, మెదడు ఇతర క్యాన్సర్ కేసుల్లోనూ అధునాతన రేడియోథెరపీ పద్ధతులను వినియోగించవచ్చు. ఇలాంటి మార్పులను దృష్టిలో ఉంచుకుని ఎంఆర్-లినాక్ సాంకేతికతలో ప్రతి చికిత్సా సెషన్‌కు ముందు తాజా చిత్రా లను తీసుకుని కణితి ప్రస్తుత స్థితిని అంచనా వేయవచ్చు. ఆ సమాచారాన్ని ఆధారంగా చేసు కుని చికిత్సా ప్రణాళికను అవసరానికి అనుగుణంగా మార్చే అడాప్టివ్ రేడియోథెరపీ విధానం అమలు చేస్తారు. దీంతో కణితిని లక్ష్యంగా చేసు కుని రేడియేషన్‌ను మరింత కచ్చితంగా అందించేందుకు అవకాశం ఉంటుంది.రియల్‌టైమ్ ట్రాకింగ్..ఎంఆర్-లినాక్ విధానంలో

సాంకేతికతతో పాటు మానవీయ వైద్యంక్యాన్సర్ చికిత్సలో ఆధునిక సాంకేతికత ఎంత ముఖ్యమో, కచ్చితమైన నిర్ధారణ, అనుభవజ్ఞులైన వైద్యుల నిర్ణయం, సమగ్ర చికిత్సా విధానం కూడా అంతే కీలకం. ఎంఆర్-లినాక్ వంటి అత్యాధునిక సాంకేతికత వైద్యుల క్లినికల్ నిర్ణయాలకు తోడ్పడుతూ, మరింత వ్యక్తిగతీకరించిన రేడియేషన్ చికిత్సకు మార్గం సుగమం చేస్తున్నది. యశోద హైటెక్ సిటీలో అందుబాటులోకి వచ్చిన ఈ నెక్ట్స్ జనరేషన్ అడాప్టివ్ రేడియోథెరపీ విధానం ద్వారా క్యాన్సర్ చికిత్సలో కచ్చితత్వం, వ్యక్తిగతీకరణ, చికిత్సా సామర్థ్యాన్ని మరింత మెరుగుపరిచే దిశగా ముందడుగు పడుతున్నది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సేవలతో సమన్వయం చేస్తూ, క్యాన్సర్ బాధితులకు ఆధునిక చికిత్సా అవకాశాలను అందించడమే లక్ష్యంగా యశోద హైటెక్ సిటీ ముందుకు సాగుతున్నది.

## శ్రేయస్ అయ్యర్ దూకుడు.. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్-10లోకి



భారత టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఐసీసీ తాజా టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20లో 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం సాధించిన అయ్యర్ ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. ఇది అయ్యర్ అంతర్జాతీయ టీ20 కెరీర్‌లో అత్యుత్తమ ర్యాంక్. తాజా జాబితాలో భారత ఆటగాళ్ల హవా కొనసాగుతోంది. ఇషాన్ కిషన్ 1వ స్థానంలో, అభిషేక్ శర్మ 2వ స్థానంలో, శ్రేయస్ అయ్యర్ 7వ స్థానంలో, తిలక్ వర్మ 10వ స్థానంలో నిలిచారు. దీంతో టాప్-10లో భారత్‌కు చెందిన నలుగురు బ్యాటర్లు ఉన్నారు.

# తొలి టీ20లో మా తప్పిదాలే ఓటమికి కారణం

### వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ వ్యాఖ్యలు

భారత్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో తమ జట్టు చేసిన తప్పిదాలే ఓటమికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షై హోప్ పేర్కొన్నాడు. కీలక సమయాల్లో బ్యాటింగ్, బౌలింగ్‌లో చేసిన పొరపాట్లను సరిదిద్దుకోలేకపోయామని తెలిపాడు. భారత్ వంటి పటిష్టమైన జట్టుపై ఆడుతున్నప్పుడు ప్రతి విభాగంలోనూ మరింత అప్రమత్తంగా, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉందని అభిప్రాయపడ్డాడు. తొలి టీ20లో వెస్టిండీస్ బ్యాటింగ్ సమయంలో మంచి ఆరంభం లభించినప్పటికీ దానిని భారీ స్కోరుగా మలచడంలో విఫలమైంది. మధ్య ఓవర్లలో వికెట్లు కోల్పోవడం, భాగస్వామ్యాలను ఎక్కువసేపు కొనసాగించలేకపోవడం జట్టు స్కోరుపై ప్రభావం చూపింది. చివర్లో కూడా ఆశించిన స్థాయిలో పరుగులు రాబట్టలేకపోవడంతో భారత్‌కు



అందుబాటులో ఉండే లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించగలిగామని షై హోప్ పేర్కొన్నాడు. భారత జట్టు లక్ష్య ఛేదనలో మాత్రం ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ముఖ్యంగా శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో వెస్టిండీస్ బౌలర్లపై ఒత్తిడి పెంచాడు. కీలక సమయంలో శతకం సాధించి భారత విజయాన్ని సులభతరం చేశాడు. దీంతో వెస్టిండీస్ నిర్దేశించిన లక్ష్యాన్ని భారత్ తక్కువ ఓవర్లలోనే ఛేదించి ఘన విజయం సాధించింది. తమ జట్టు ఆటతీరుపై సమీక్ష చేసుకుంటామని షై హోప్ తెలిపాడు. ముఖ్యంగా కీలక దశల్లో తీసుకున్న నిర్ణయాలు, ఫీల్డింగ్‌లో జరిగిన పొరపాట్లు, బౌలింగ్‌లో లైన్ అండ్ లెంగ్త్ తప్పడం వంటి అంశాలను సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. తదుపరి మ్యాచ్‌లో మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చి సిరీస్‌లో పుంజుకోవడమే తమ లక్ష్యమని స్పష్టం చేశాడు. భారత్‌తో ఆడే ప్రతి మ్యాచ్ తమకు ఒక మంచి పరీక్షలాంటిదేనని, ఇలాంటి బలమైన ప్రత్యర్థిపై చిన్న తప్పిదాలు కూడా మ్యాచ్ ఫలితాన్ని మార్చగలవని షై హోప్ పేర్కొన్నాడు. తొలి మ్యాచ్‌లో జరిగిన పొరపాట్ల నుంచి పాఠాలు నేర్చుకుని తదుపరి మ్యాచ్‌లో సమష్టిగా రాణించేందుకు ప్రయత్నిస్తామని తెలిపాడు.

---

## ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమానికి వెళ్లేందుకు కోహ్లీకి రూ.5 కోట్లు ఇచ్చారా?

### ఆరోపణలను ఖండించిన విరాట్ కోహ్లీ ప్రతినిధి.. అవన్నీ నిరాధారమని స్పష్టం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీకి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన రూ.5 కోట్ల వ్యవహారంపై ఆయన ప్రతినిధి స్పష్టత ఇచ్చారు. బృందావనంలోని ఆధ్యాత్మిక గురువు ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించేందుకు కోహ్లీకి రూ.5 కోట్లు చెల్లించారంటూ వస్తున్న ఆరోపణలను ఆయన ప్రతినిధి తీవ్రంగా ఖండించారు. ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారం, వాస్తవాలకు విరుద్ధమైనవని స్పష్టం చేశారు. శ్రీకృష్ణ జన్మభూమి సంఘర్ష్ న్యాస్ అధ్యక్షుడు దినేశ్ శర్మ, ఫలహారీ మహారాజ్‌గా ప్రసిద్ధి చెందిన వ్యక్తి ఈ ఆరోపణలు చేసినట్లు సమాచారం. 2023లో కోహ్లీ తొలిసారి ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని సందర్శించేలా చేయడానికి రాజస్థాన్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ, రియల్ ఎస్టేట్ వర్గాలు రూ.5 కోట్లు ఖర్చు చేశాయని ఆయన ఆరోపించారు. ఆశ్రమానికి, ప్రేమానంద్ మహారాజ్‌కు మరింత ప్రచారం కల్పించడంలో భాగంగానే ఈ మొత్తం ఖర్చు చేసినట్లు ఆయన పేర్కొన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలకు మద్దతుగా ఇప్పటివరకు ఎలాంటి ధృవీకరించబడిన చెల్లింపు రికార్డు, ఒప్పందం లేదా ఇతర ఆధారాలు బహిర్గతం కాలేదు. ఈ నేపథ్యంలో




కోహ్లీ ప్రతినిధి స్పందిస్తూ.. విరాట్ కోహ్లీ ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని డబ్బుల కోసం సందర్శించలేదని స్పష్టం చేశారు.

ఆయనకు మహారాజ్‌పై ఉన్న విశ్వాసం, గౌరవం కారణంగానే ఆశ్రమానికి వెళ్తారని తెలిపారు. కోహ్లీ ఆశ్రమం నుంచి గానీ, ప్రేమానంద్ మహారాజ్ నుంచి గానీ ఎలాంటి డబ్బు తీసుకోలేదని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలను ప్రచురించే ముందు మీడియా సంస్థలు వాస్తవాలను నిర్ధారించుకోవాలని సూచించారు. విరాట్ కోహ్లీ, ఆయన భార్య అనుష్క శర్మ గత కొన్నేళ్లుగా ప్రేమానంద్ మహారాజ్ ఆశ్రమాన్ని పలుమార్లు సందర్శించారు. 2023 జనవరి 4న వారి తొలి ప్రముఖ సందర్శన జరిగినట్లు సమాచారం. ఆ తర్వాత కూడా పలుమార్లు ఆశ్రమానికి వెళ్లారు. దీంతో కోహ్లీకి ప్రేమానంద్ మహారాజ్‌తో ఉన్న అనుబంధం కొత్తది కాదని తెలుస్తోంది. ప్రస్తుతం రూ.5 కోట్ల చెల్లింపు ఆరోపణపై ఎలాంటి ధృవీకరించబడిన ఆధారాలు బయటకు రాకపోవడంతో, దానిని వాస్తవంగా కాకుండా ఆరోపణగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. కోహ్లీ ప్రతినిధి చేసిన ఖండనతో ఈ వ్యవహారంపై ఆయన వైఖరి స్పష్టమైంది.



## మెస్సీ అంతర్జాతీయ కెరీర్‌కు భావోద్వేగ వీడ్కోలు

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ తన 21 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికాడు. బ్యూనస్ ఎయిర్స్‌లోని ఎస్టాడియో మాన్యుమెంటల్‌లో బెనిన్‌తో జరిగిన చివరి మ్యాచ్‌లో అర్జెంటీనా 30తో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మెస్సీ పెనాల్టీ ద్వారా ఒక గోల్ చేయడంతో పాటు మరో రెండు గోల్స్‌కు అసిస్టులు అందించాడు. 85 వేల మందికి పైగా అభిమానుల సమక్షంలో జరిగిన ఈ మ్యాచ్ మెస్సీకి అర్జెంటీనా జెర్సీలో 208వ మ్యాచ్‌గా నిలిచింది. అంతర్జాతీయ కెరీర్‌లో అతని గోల్స్ సంఖ్య 126కు చేరింది. అర్జెంటీనాకు 2022 ప్రపంచకప్‌తో పాటు రెండు కోపా అమెరికా టైటిళ్లు అందించడంలో మెస్సీ కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం అభిమానులను ఉద్దేశించి మెస్సీ భావోద్వేగానికి గురయ్యాడు. అర్జెంటీనా జాతీయ జట్టు తరఫున ఆడటం తన జీవితంలో ఎంతో గర్వకారణమని పేర్కొన్నాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు వీడ్కోలు పలికినప్పటికీ క్లబ్ ఫుట్‌బాల్‌లో మాత్రం కొనసాగనున్నాడు.

---

## యూత్ టెస్టులో తన్మయ్ బలోడా ప్రపంచ రికార్డు




**అహ్మదాబాద్:** భారత్ అండర్-19 జట్టు ఆస్ట్రేలియాపై రెండో యూత్ టెస్టులో 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 20తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ విజయానికి భారత యువ స్పిన్నర్ తన్మయ్ బలోడా ప్రధాన కారణంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు పడగొట్టిన బలోడా.. రెండో ఇన్నింగ్స్‌లో ఏకంగా ఎనిమిది వికెట్లు తీసి ఆస్ట్రేలియా బ్యాటింగ్ వెన్నువిరిచాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 73 పరుగులు మాత్రమే ఇచ్చి 14 వికెట్లు పడగొట్టి యూత్ టెస్టు చరిత్రలో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలను నమోదు చేశాడు. ఇంతకుముందు ఈ రికార్డు న్యూజిలాండ్ మాజీ స్టార్ టిమ్ సౌథీ పేరిట ఉండేది. 2007లో భారత్ అండర్-19పై సౌథీ 92 పరుగులిచ్చి 12 వికెట్లు తీసుకున్నాడు. తాజాగా బలోడా 14 వికెట్లతో ఆ రికార్డును బద్దలు కొట్టాడు. మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 174 పరుగులకు, రెండో ఇన్నింగ్స్‌లో 151 పరుగులకు ఆలౌటైంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 315 పరుగులు చేయడంతో 141 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం 11 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వికెట్ నష్టపోకుండా ఛేదించి 10 వికెట్ల విజయాన్ని అందుకుంది.

## అగార్కర్‌కు గంభీర్ భావోద్వేగ వీడ్కోలు

### భారత క్రికెట్‌లో కీలక విజయాల వెనుక అగార్కర్ పాత్రను గుర్తుచేసుకున్న టీమిండియా కోచ్

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్ పదవీకాలం ముగియడంతో టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఆయనకు భావోద్వేగ వీడ్కోలు పలికాడు. అగార్కర్‌తో కలిసి పనిచేసిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక సందేశాన్ని పంచుకున్నాడు. జట్టు ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసిన అగార్కర్.. కీలక నిర్ణయాలు తీసుకునే సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని గంభీర్ ప్రశంసించాడు. అజిత్ అగార్కర్ చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత జట్టు పలు కీలక విజయాలను అందుకుంది. ముఖ్యంగా ఐసీసీ టోర్నీల్లో భారత్ సాధించిన విజయాల్లో సెలక్షన్ కమిటీ తీసుకున్న నిర్ణయాలు ఎంతో కీలకంగా నిలిచాయి. ఆటగాళ్ల ఎంపిక, జట్టు కూర్పు, యువ ఆటగాళ్లకు అవకాశాలు కల్పించడం వంటి అంశాల్లో అగార్కర్ కీలకంగా వ్యవహరించారని గంభీర్ పేర్కొన్నాడు. అగార్కర్ నిర్ణయాలు తీసుకునే విషయంలో ఎంతో స్పష్టతతో ఉండేవాడని, వ్యక్తిగత ప్రయోజనాల కంటే జట్టు విజయానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవాడని గంభీర్ కొనియాడాడు.




సెలక్షన్ సమయంలో సహజంగానే విమర్శలు, ప్రశ్నలు ఎదురైనా వాటిని పట్టించుకోకుండా జట్టు అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించాడు. అగార్కర్‌తో కలిసి పనిచేయడం తనకు ఎంతో గౌరవంగా, ప్రత్యేకమైన అనుభవంగా నిలిచిందని గంభీర్ చెప్పాడు. **మూడు ఐసీసీ ట్రోఫీల్లో కీలక పాత్ర** అగార్కర్ చీఫ్ సెలక్టర్‌గా ఉన్న సమయంలో భారత జట్టు మూడు ప్రధాన ఐసీసీ టోర్నీల్లో విజేతగా నిలిచింది. 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్ విజయాల్లో జట్టు ఎంపిక ప్రక్రియ ఎంతో కీలకంగా నిలిచింది. ఈ విజయాలు భారత క్రికెట్‌లో అగార్కర్ పదవీకాలానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి. గంభీర్ తన సందేశంలో అగార్కర్ సేవలను ప్రత్యేకంగా గుర్తుచేస్తూ.. భారత క్రికెట్ చరిత్రలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నాడు. భవిష్యత్తులో అగార్కర్‌కు మరిన్ని విజయాలు, మంచి అవకాశాలు రావాలని ఆకాంక్షించాడు. ఆయనతో కలిసి పనిచేసిన కాలాన్ని ఎప్పటికీ మరిచిపోలేనని గంభీర్ భావోద్వేగంగా స్పందించాడు. **“చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది”** అగార్కర్‌కు వీడ్కోలు చెబుతూ గంభీర్ చేసిన వ్యాఖ్యలు క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. “చరిత్ర మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. భవిష్యత్తులో మీకు మరింత మంచి జరగాలని కోరుకుంటున్నాను” అంటూ గంభీర్ తన సందేశాన్ని ముగించాడు. 2023 జూలైలో భారత క్రికెట్ జట్టు చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అజిత్ అగార్కర్.. దాదాపు మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగాడు. ఈ కాలంలో భారత జట్టు సాధించిన అంతర్జాతీయ విజయాలు ఆయన పదవీకాలానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచాయి. తాజాగా ఆయన పదవీ కాలం ముగియడంతో గంభీర్ చేసిన భావోద్వేగ వీడ్కోలు సందేశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

గురువారం,
అక్టోబర్ 08, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# మైసూరులో కీలక షెడ్యూల్..

## 'దాదా' షూటింగ్‌లో తిరిగి అడుగుపెట్టిన బాలయ్య



నటసింహం నందమూరి బాలకృష్ణ గాయం నుంచి పూర్తిగా కోలుకుని మళ్లీ సినిమా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ఆయన, దర్శకుడు గోపీచంద్ మలినేనితో చేస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'దాదా' షూటింగ్‌లో పాల్గొన్నారు. కర్ణాటకలోని మైసూరులో ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని విరామం తీసుకున్న బాలకృష్ణ, ఇప్పుడు పూర్తి ఉత్సాహంతో తిరిగి చిత్రీకరణలో చేరారు. చిత్ర యూనిట్ వర్గాల సమాచారం ప్రకారం.. మైసూరులో జరుగుతున్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైంది. ఇందులో ప్రధానంగా టాకీ పార్ట్‌తో పాటు బాలకృష్ణ, ఇతర ముఖ్య నటీనటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ షెడ్యూల్‌తో సినిమా నిర్మాణంలో ఒక ముఖ్యమైన దశ పూర్తవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. బాలకృష్ణ పూర్తి ఆరోగ్యంతో తిరిగిరావడంతో చిత్ర యూనిట్‌లో కొత్త జోష్ నెలకొంది. గతంలో కాకినాడలో ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్న సమయంలో బాలకృష్ణ కండరానికి స్వల్ప గాయమైన విషయం తెలిసిందే. వైద్యుల సలహా మేరకు ఆయన పూర్తిస్థాయిలో కోలుకోవడానికి ఒక చిన్న శస్త్రచికిత్స చేయించుకున్నారు.

ఆ సమయంలో నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ ఓ ప్రకటన విడుదల చేస్తూ, బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సెట్స్‌కు తిరిగి వస్తారని అభిమానులకు భరోసా ఇచ్చింది. చెప్పినట్టుగానే, ఆయన ఇప్పుడు పూర్తి ఆరోగ్యంతో షూటింగ్‌లో చేరారు.

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో 'దాదా'పై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు.

బాలకృష్ణను పవర్‌ఫుల్ మాస్ అవతార్‌లో చూపిస్తూ, స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ చిత్రంలో మంచు మనోజ్, కాజల్ అగర్వాల్ కీలక పాత్రల్లో నటిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, అరవింద్ ఎస్ కశ్యప్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా పదునైన సంభాషణలు రాస్తున్నారు. ఈ సినిమాను డిసెంబర్ 24న క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# 'హనుమాన్ అంశ్' తెలుగులోను సంచలనం సృష్టించేనా?



ఈ మధ్య కాలంలో చాలా మంది మాట్లాడుకున్న సినిమానే ' హనుమాన్ అంశ్'. ఎక్కడ చూసినా ఈ సినిమాను గురించిన చర్చలే నడిచాయనడంలో ఎలాంటి సందేహం లేదు. హిందీలో ఈ సినిమాను కేవలం 2 కోట్ల రూపాయలతో నిర్మించారు. దర్శకుడు విశాల్ చతుర్వేది కూడా ఒక నిర్మాతగా వ్యవహరించిన ఈ సినిమా 400 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టడం విశేషం. ఇటీవల కాలంలో ఇంత తక్కువ బడ్జెట్ లో నిర్మాణం జరుపుకుని ఈ స్థాయి వసూళ్లను రాబట్టిన సినిమా ఇదేనని చెప్పుకోవచ్చు.

ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలీ బాబా జీవిత చరిత్రనే 'హనుమాన్ అంశ్' పేరుతో తెరకెక్కించారు. ఉత్తర ప్రదేశ్ కి చెందిన నీమ్ కరోలీబాబా, చాలా చిన్న వయసులోనే అనేక అద్భుతాలు చేశారు. ఆయన హనుమను ఎక్కువగా ఆరాధించేవారు. ఆయనను అంతా హనుమంతుడి అంశావతారంగానే భావించేవారు. సత్యం .. ధర్మం .. ప్రేమ అనే మూడు విషయాలను గురించి ఆయన ఎక్కువగా ప్రస్తావించేవారు. అలాంటి నీమ్ కరోలీ బాబా గురించి తెరకెక్కించిన ఈ సినిమా, విడుదలైన అన్ని ప్రాంతాలలో వసూళ్ల వర్షాన్ని కురిపించింది. ఈ సినిమాను ఈ నెల 9వ తేదీన తెలుగు .. తమిళ .. మలయాళ .. కన్నడ భాషల్లో విడుదల చేస్తున్నారు. దక్షిణాదిన నీమ్ కరోలి బాబా గురించి తెలిసినవారి సంఖ్య తక్కువే. ఈ సినిమా తరువాతనే ఆయన గురించి ఎక్కువమంది సెర్చ్ చేశారని చెప్పాలి. మరి ఈ సినిమా దక్షిణాదిన ఏ స్థాయి రెస్పాన్స్ ను రాబడుతుందనేది చూడాలి.

# సమంత ఎలిగెంట్ లుక్.. బ్లాక్ కేప్‌లో గ్లామర్ ట్రీట్!





:

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తాజాగా సోషల్ మీడియాలో పంచుకున్న గ్లామర్ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. టెక్చర్డ్ బ్యాక్‌డ్రాప్ ముందు డ్రామాటిక్ బ్లాక్ కేప్-స్టైల్ టాప్, షిమ్మరింగ్ సీక్వెన్స్ స్కర్ట్‌లో ఆమె కనిపిస్తున్న తీరు అందరినీ కట్టిపడేస్తోంది. గర్భవతిగా ఉన్న ఈ సమయంలో తన బేబీ బంప్‌ను ఎంతో అందంగా ఫ్లాంట్స్ చేస్తూ ఆమె ఇచ్చిన పోజులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈ అద్భుతమైన ఫోటోషూట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. సమంత తాజా ఫోటోషూట్‌లో బ్లాక్ సాటిన్ హై-నెక్ బ్లౌజ్‌తో అదరగొట్టింది. ఫ్లోర్-లెంగ్త్ కేప్ స్లీవ్స్ ఆమె లుక్‌కు రాయల్ టచ్ తీసుకొచ్చాయి. డార్క్ బ్రాంజ్, బ్లాక్ సీక్వెన్స్ ఎంబెలిష్‌మెంట్‌తో ఉన్న హై-వైస్టెడ్ స్కర్ట్‌లో ఆమె ఎంతో స్టైలిష్‌గా కనిపించింది. ఇక అమృత సింగ్, పూజా కరణ్ స్టైలింగ్‌తో ఈ లుక్ మరింత హైలైట్ అయింది. అ ఈ ట్రెండీ లుక్‌ను మరింత హైలైట్ చేయడానికి సమంత ప్రత్యేకమైన యాక్సెసరీస్ ధరించింది. అభిలాషా బ్రాండ్‌కు చెందిన ఇయర్ రింగ్స్, నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ రింగ్స్, రివర్ స్టోర్ ఫుట్‌వేర్ జతచేసింది. ఇక టీజ్ మేకప్, ఆరతి షణ్ముగం హెయిర్ స్టైలింగ్ ఆమె అందాన్ని మరింత పెంచాయి. 'మా ఇంటి బంగారం' బ్లాక్‌బస్టర్ విజయం: సినిమాల పరంగా సమంత ఇటీవల తన స్వంత నిర్మాణంలో వచ్చిన 'మా ఇంటి బంగారం' చిత్రంతో భారీ బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. ఏకంగా 100 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ లేడీ-ఓరియెంటెడ్ యాక్షన్ డ్రామాతో నటిగా, నిర్మాతగా తన సత్తా చాటింది. ఇక ప్రస్తుతం సోనీ విజా వేదికగా వస్తున్న 'సెలబ్రిటీ మాస్టర్ చెఫ్ తమిళం' షోకి హోస్ట్‌గా వ్యవహరిస్తూనే, నెట్‌ఫ్లిక్స్ సిరీస్ 'రక్త బ్రహ్మాండ్' షూటింగ్‌లోనూ పాల్గొంటోంది. వ్యక్తిగత జీవితం మరియు కొత్త ప్రయాణం: దర్శకుడు రాజ్ నిడిమోరుతో ప్రేమలో పడిన సమంత, గత ఏడాది కోయంబత్తూరులోని ఈషా యోగా కేంద్రంలో యోగిక్ పద్ధతిలో వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి ప్రాజెక్టుల ద్వారా వీరిద్దరి ప్రయాణం సాగింది. ఇక తల్లిగా కొత్త బాధ్యతలను స్వీకరిస్తూనే, అటు ప్రొఫెషనల్ లైఫ్‌ను అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తున్న సమంత, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలతో మరింత గొప్ప స్థాయికి ఎదగాలని అభిమానులు మనసారా

# ఆ ఇమేజ్‌ను మోయడం ఒక భారం..

## అలాంటి హీరోలను చూస్తే జాలేస్తుంది: నాని



'ది ప్యారడైజ్' వంటి భారీ యాక్షన్ చిత్రంతో విజయం అందుకున్నప్పటికీ, తనకు 'మాస్ హీరో' ట్యాగ్ పై ఆసక్తి లేదని నేచురల్ స్టార్ నాని స్పష్టం చేశారు. ఆ ఇమేజ్‌ను నిలబెట్టుకోవడానికి నిరంతరం శ్రమించే నటులను చూస్తే తనకు జాలేస్తుందని ఆయన అన్నారు. 'హాలీవుడ్ రిపోర్టర్' ఇండియాకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో నాని ఈ వ్యాఖ్యలు చేశారు. "నా సినిమాల ఎంపికను చూస్తేనే ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది కదా? 'దసరా' తర్వాత నేను 'హాయ్ నాన్న' లాంటి ఫీల్ గుడ్ సినిమా చేశాను. ఇప్పుడు 'బ్లడీ రోమియో' తర్వాత కూడా ఒక సున్నితమైన ప్రేమకథను చేస్తున్నాను. నా ఎంపికలు ఎప్పుడూ మాస్ ఇమేజ్ కోసం ఉన్నట్లు సూచించలేదు" అని నాని వివరించారు. మాస్ హీరో ఇమేజ్ వల్ల విపరీతమైన ఒత్తిడి ఉంటుందని నాని అభిప్రాయపడ్డారు. "ఆ ఇమేజ్ కోరుకునే వారు నిరంతరం భారీ చిత్రాలు చేయాల్సి ఉంటుంది. మనసుకు నచ్చిన కథలను ఎంచుకునే స్వేచ్ఛ ఉండదు. ఎన్నో లెక్కలు వేసుకోవాలి. అలాంటి భారాన్ని నేను మోయాలనుకోవడం లేదు" అని ఆయన అన్నారు. అయితే, ఒక నటుడిగా 'ది ప్యారడైజ్' కంటే పెద్ద, భారీ చిత్రాలు చేసే అవకాశం ఉందని, కానీ ఒకే రకమైన పాత్రలకు పరిమితం కాకుండా విభిన్నమైన సినిమాలు చేస్తూనే ఉంటానని ఆయన తేల్చిచెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 18 ఏళ్లుగా తాను ఉన్న స్థానం పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నానని, ఇంతకంటే పెద్ద స్టార్ అవ్వాలనే ఆశ తనకు లేదని నాని పేర్కొన్నారు. ఓపెనింగ్స్, ఇమేజ్ కంటే మంచి చిత్రాలకే తాను ఎక్కువ విలువిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# అనుపమ పరమేశ్వరన్ 'క్రేజీ కల్యాణం'.. రిలీజ్ డేట్ మారింది!



అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త తెలుగు చిత్రం 'క్రేజీ కల్యాణం'. బద్రప్ప గాజుల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ విడుదల తేదీ మారింది. తొలుత అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా.. ఇప్పుడు అక్టోబర్ 16న థియేటర్లలోకి రానుంది. విడుదల తేదీ మారిన విషయాన్ని అనుపమ పరమేశ్వరన్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "క్రేజీ కల్యాణం ముహూర్తం ఫిక్స్.. అక్టోబర్ 16న మీ అభిమాన థియేటర్లలో" అంటూ ఆమె పోస్ట్ చేసింది. ఇటీవల విడుదలైన సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. కీర్తి పాత్రలో అనుపమ కనిపించనుంది. ఆమె తండ్రిగా సీనియర్ నటుడు నరేశ్ నటించాడు. కూతురి పెళ్లిని ఘనంగా చేయాలని కోరుకునే తండ్రి పాత్రలో అతను కనిపిస్తాడు. కీర్తికి మంచి సంబంధం చూడటంలో భాగంగా తండ్రి పడే తాపత్రయం.. కుటుంబంలో చోటుచేసుకునే సరదా గొడవలు టీజర్‌లో నవ్వులు పూయించాయి. అయితే కీర్తి మాత్రం తనకు నచ్చినట్టే జీవించాలని భావిస్తుంది. ఆమె మొండితనం కూడా కథలో కీలకంగా కనిపిస్తోంది. అనుపమతో పాటు అఖిల్ రాజ్ ఉద్దేమారి, నరేశ్, తరుణ్ భాస్కర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాతో బద్రప్ప గాజుల దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నాడు. శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టాడు. శ్రవణ్ కటికనేని ఎడిటర్‌గా పనిచేశాడు. సినిమా కథను బద్రప్ప గాజులే రాశాడు.

# మరోసారి తల్లిదండ్రులు కాబోతున్న కియారా, సిద్ధార్థ్..





హీరోయిన్ కియారా అడ్వాణీ, హీరో సిద్ధార్థ్ మల్హోత్ర మరోసారి తల్లిదండ్రులు కానున్నారు. ఈ శుభవార్తని వీరు సోషల్‌మీడియా వేదికగా పంచుకున్నారు. 'మా హృదయాలు ప్రేమతో నిండిపోయాయి' అంటూ ఈ వార్తను షేర్ చేశారు. దీంతో అభిమానులు, సెలబ్రిటీలు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. గతేడాది జూలై 16న వీరికి పాప పుట్టింది. 2021లో విడుదలైన 'షేర్షా' సినిమాలో సిద్ధార్థ్, కియారా నటించారు. ఆ సినిమా షూటింగ్‌లోనే వీరిద్దరి మధ్య ప్రేమ పుట్టింది. 'కాఫీ విత్ కరణ్' సీజన్ 8లో కియారా తన ప్రేమకథని పంచుకుంది. 2023 ఫిబ్రవరి 7న రాజస్థాన్‌లో వీరి వివాహం జరిగింది

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com